


# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శుక్రవారం 08-05-2026 | సంపుటి - 27 | సంచిక -346 | రూ : 4 | పేజీలు: 8





# ప్రతి పేద కుటుంబానికి సొంతిల్లు

- భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం
- గృహ విప్లవం, రెవెన్యూ సంస్కరణలతో నవశకానికి శ్రీకారం
- అదనపు ఎమ్మార్వోల నియామకం
- ఏ చిన్న పొరపాటు జరిగిన ఉపేక్షించేది లేదు
- ఉమ్మడి నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాల సమీక్షలో
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ : ప్రతి పేదవాడికి సొంత ఇల్లును సమకూర్చడం, భూ యాజమానులకు తమ భూమిపై స్పష్టమైన హక్కులను కల్పించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం

తరువాయి 2లో

# గోదావరి పుష్కరాలకు రూ.1000 కోట్లు!

- ప్రతిపాదనలకు సీఎం రేవంత్‌రెడ్డి సూత్రప్రాయ ఆమోదం
- కుంభమేళా తరహాలో ఘనంగా నిర్వహించేందుకు ప్రణాళికలు

2లో





# అమెరికా సైన్యానికి ప్రాణభయం

2లో

- ఒకప్పుడు ప్రపంచదేశాలను వణికించిన బలగాలు
- నేడు టెహ్రాన్ దెబ్బకు భూగర్భాల్లో దాక్కుంటున్న మిలటరీ
- తమ సైనిక శక్తితో ప్రపంచదేశాలలో యుద్ధాలు రగిలించిన యూఎస్..
- ఇప్పుడు అదే యుద్ధ సాంకేతికతకు వణుకు సొరంగాల్లో ఆస్పత్రులు నిర్మిస్తున్న వైనం

# గంగుల కార్యాలయంపై భాజపా నాయకుల దాడి

- బండి సంజయ్‌పై కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలతో దూసుకొచ్చిన నాయకులు
- కౌశిక్‌రెడ్డి కారు ధ్వంసం
- గులాబీ, కమలం శ్రేణుల

బాహాబాహీ.. పోలీసుల లాఠీఛార్జి

కరీంనగర్; న్యూస్‌టుడే రాంపూర్: కరీంనగర్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయం వద్ద గురువారం తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌పై హుజూరాబాద్ ఎమ్మె

తరువాయి 2లో






# విదేశీ విద్యార్థులపై కాల పరిమితి కత్తి!

- ఎఫ్1, జె1 వీసా నిబంధనలను సవరించే యోచనలో అమెరికా
- గడువు పొడిగింపుపై విద్యాసంస్థల అధికారాలకు కత్తెర

వాషింగ్టన్: అమెరికా వీసా నిబంధనలను నానాటికీ కఠినతరం చేస్తున్న ట్రంప్ సర్కారు.. అదే బాటలో మరో కీలక నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంతర్జాతీయ విద్యార్థులు ఎఫ్1, జె1 వీసాలపై తమ దేశంలో ఉండే గడువు విషయంలో పరిమితులు విధించే దిశగా అది అడుగులు వేస్తోంది. తాజాగా ప్రతిపాదించిన

తరువాయి 2లో




# అంతరిక్ష రంగంలో సరికొత్త చరిత్ర

- హైదరాబాద్ అంకురం స్కైరూట్‌కు యూనికార్న్ హోదా

హైదరాబాద్: భారత ప్రైవేట్ అంతరిక్ష రంగంలోని హైదరాబాద్ అంకురం స్కైరూట్ ఏరోస్పేస్ సరికొత్త ఘనతను సాధించింది. తాజాగా ఈ సంస్థ రూ.565 కోట్లు (60 మిలియన్ డాలర్లు) సమీకరించి, 'యూనికార్న్' (100 బిలియన్ డాలర్లు/రూ.9,400

తరువాయి 2లో

# ఇక న్యాయపోరాటమేనా!

- రాజ్యాంగ నిపుణులతో 3 గంటలపాటు విజయ్ చర్చలు
- గవర్నర్ ఆర్లేకర్‌ను మరోసారి కలిసినా.. అదే నిరాశ
- ప్రభుత్వ ఏర్పాటుకు మెజారిటీ లేదన్న లోక్‌భవన్ వర్గాలు
- చెన్నైలో ప్రమాణ స్వీకార ఏర్పాట్లు నిలిపివేత
- తమిళనాట కొనసాగుతున్న సందిగ్ధం
- మళ్లీ ఎన్నికలంటూ ఊహాగానాలు
- విజయ్ ప్రభుత్వం ఏర్పాటుచేసే వరకు వేచిచూస్తాం: స్టాలిన్

2లో





# ఈనెలలోనే కడప ఉక్కుకు శ్రీకారం

2లో

- 2028 కల్లా పూర్తి చేయడమే లక్ష్యం
- 15న పుట్టపర్తిలో యుద్ధవిమానాల ప్రాజెక్టు, డ్రోన్ హబ్‌కు శంకుస్థాపన
- భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ఏజెన్సీ
- భారీ పరిశ్రమలకు అనుబంధంగా ఎంఎస్ఎంఈల ఎకోసిస్టమ్
- కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు

# ప్రతి పేద కుటుంబానికి సొంతిల్లు : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్: ప్రతి పేదవాడికి సొంత ఇల్లును సమకూర్చడం, భూ యాజమానులకు తమ భూమిపై స్పష్టమైన హక్కులను కల్పించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం పేదల జీవితాల్లో శాశ్వత మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు. ఇల్లు, భూమి ప్రతి కుటుంబానికి ఆత్మగౌరవానికి ప్రతీకని పేదవాడికి భద్రమైన భవిష్యత్తు కల్పించడమే ప్రభుత్వ సంకల్పం అని మంత్రి పేర్కొన్నారు. పేదల జీవితాల్లో గౌరవప్రదమైన మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో రేవంత్ నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అనే మహత్తర కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ పథకం కింద పేద కుటుంబాలకు వారి సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణం కోసం ఒక్కొక్క ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. దాదాపు 4 లక్షల ఇళ్లను మంజూరు చేసి, రాష్ట్రవ్యాప్తంగా గృహ విప్లవానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. హౌసింగ్, రెవెన్యూ అంశాలపై జిల్లాల వారీగా ప్రజా ప్రతినిధులతో జరుపుతున్న సమీక్షలో భాగంగా గురువారం నాడు హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాలకు చెందిన ఇంఛార్జి మంత్రులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, హౌసింగ్, రెవెన్యూ, ఫారెస్టు అధికారాలతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాల్లో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నల్గొండ ఇంఛార్జి మంత్రి ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకాటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ జి. చిన్నా రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు జితేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల అమలులో క్షేత్ర స్థాయిలోని పరిస్థితులపై స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయంతో వ్యవహరించాలని, జిల్లా స్థాయిలో అధికార యంత్రాగమంతా సమన్వయంతో పనిచేస్తే అక్కడికక్కడే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా కలెక్టర్లు పనిచేయాలని ఆదేశించారు.

*** అర్హులైన వారికే ఫలాలు దక్కేలా చూడాలి**

ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో అత్యధిక శాతం అధికారాలను కలెక్టర్లకే అప్పగించామన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఒకసారి ప్రొసీడింగ్స్ ఇచ్చి, మొదటి బిల్లు వారి ఖాతాల్లో జమ అయిన లబ్ధిదారులందరికీ తదుపరి విడతల బిల్లులన్నిటిని సకాలంలోనే విడుదలయ్యేలా చూడాలని మంత్రి కలెక్టర్లను ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎటువంటి అక్రమాలకు తావివ్వకుండా, పూర్తి పారదర్శకంగా జవాబుదారీ తనంతో పనిచేస్తూ అర్హులైన వారికే ఫలాలు దక్కేలా చూడాలని ఈ విషయంలో ఎక్కడ పొరపాటు జరిగినా ఉపేక్షించేది లేదన్నారు.

**నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు**

గతంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం సేకరించి పూర్తి స్థాయిలో వినియోగించకుండా మిగిలి ఉన్న భూముల్లో అర్హులైన వారికి ఇండ్ల పట్టాలు ఇచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు ఆదేశాలిచ్చారు. గతంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇల్లు మంజూరైనా వివిధ కారాణలతో నిర్మాణాలను పూర్తి చేయని వారికి కూడా వెసులుబాటు కల్పించే యోచనలో ఉన్నామని తెలిపారు. ముఖ్యంగా జిల్లాల్లో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరక్టర్లు పూర్తి బాధ్యతాయుతంగా విధులను నిర్వహించాలని, లబ్ధిదారులు, ఉన్నతాధికారుల మధ్య సమన్వయకర్తలుగా వ్యవహరిస్తూ సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని , ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

**20వ తేదీలోగా లబ్ధిదారుల ఎంపిక**

అలాగే డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణపు పనులు ఏ స్థాయిలో ఉన్నా, ఈ నెల 20వ తేదీలోగా లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేయాలని, ఈ విషయంలో స్థానిక ప్రజాప్రతినిధులు కూడా చొరవ చూపాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. అర్హులైన పేదలనే లబ్ధిదారులగా ఎంపిక చేయాలన్నారు.

## ఇక న్యాయపోరాటమేనా!

చెన్నై: తమిళనాట ప్రభుత్వ ఏర్పాటుపై ఎటూ తేలడం లేదు. ఏ పార్టీకీ సంపూర్ణ మెజార్టీ (మ్యాజిక్ ఫిగర్ 118) రాని నేపథ్యంలో అత్యధిక స్థానాలు గెల్చుకున్న టీవీకే అధినేత విజయ్.. ప్రభుత్వ ఏర్పాటుకు చేస్తున్న ప్రయత్నాలకు అవరోధాలు తొలగడం లేదు. అదే సందర్భంలో రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారిపోతున్నాయి. మళ్లీ ఎన్నికలు అంటూ ఊహాగానాలు వెలువడుతున్నాయి. బుధవారం లోక్‌భవన్‌కు వెళ్లి గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను కలిసిన విజయ్.. గురువారం మరోసారి భేటీఅయ్యారు. టీవీకే తరపున గెలిచిన ఎమ్మెల్యేలు, మద్దతు ఇస్తామన్న ఇతర సభ్యుల వివరాలను గవర్నర్‌కు అందించారు. తొలుత ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశమివ్వాలని, అనంతరం అసెంబ్లీలో బలనిరూపణకు వెళ్తామని విన్నవించారు. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన పూర్తి సభ్యులతో జాబితా సిద్ధం చేసుకోవాలని, తర్వాతే అనుమతిస్తామని విజయ్‌కు గవర్నర్ సూచించినట్లు తెలుస్తోంది. తాను టీవీకేను మినహా మరే పార్టీనీ ప్రభుత్వ ఏర్పాటుకు పిలవనని గవర్నర్ హామీ ఇచ్చినట్లుగా టీవీకే వర్గాలు చెప్పాయి. అయితే, లోక్‌భవన్ దీనిపై కీలక ప్రకటన చేసింది. 'ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మెజారిటీ సంఖ్యను టీవీకే అధినేత విజయ్ చూపలేకపోయారు' అని అందులో పేర్కొంది. తద్వారా సీఎంగా విజయ్‌తో ప్రమాణం చేయించేందుకు గవర్నర్ సిద్ధంగా లేరన్న సంకేతాలొచ్చాయి. విజయ్ అపాయింట్‌మెంట్ కోరినందునే గవర్నర్ గురువారం తన కేరళ పర్యటనను వాయిదా వేసుకున్నారు. అక్కడ కూడా ప్రభుత్వ ఏర్పాటుపై ఆయన సమాలోచనలు చేస్తున్నారు. ఆర్లేకర్ కేరళకు పూర్తిస్థాయి గవర్నర్ కాగా, తమిళనాడుకు ఇన్‌ఛార్జిగా గవర్నర్‌గా వ్యవహరిస్తున్నారు.

**న్యాయనిపుణులతో భేటీ**

గవర్నర్ స్పందన తర్వాత విజయ్ న్యాయనిపుణులతో మూడు గంటల పాటు చర్చించారు. హైకోర్టు లేదా సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేయడం ద్వారా ప్రభుత్వ ఏర్పాటుకు యత్నించాలని అంతర్గత భేటీలో ప్రస్తావనకు వచ్చినట్లు టీవీకే నేతలు తెలిపారు. భాజపాతో కలవాలనే దిశగా ఒత్తిళ్లు వస్తున్నాయని, అది విజయ్‌కు నచ్చడం లేదని చెప్పారు. షోళింగనల్లూర్‌లో గెలిచిన టీవీకే అభ్యర్థి ఇ.ఇమ్రాన్ గవర్నర్‌కు లేఖ రాస్తూ.. ప్రభుత్వ ఏర్పాటు దిశగా నిర్ణయం తీసుకోకపోతే కోర్టును ఆశ్రయిస్తామని పేర్కొన్నారు. మరోవైపు తిరిగి ఎన్నికలు నిర్వహించాలని కోరవచ్చని విజయ్‌కి పలువురు నిపుణులు సూచిస్తున్నారు. రాజ్యాంగబద్ధంగా సీఎంగా విజయ్‌తో ప్రమాణం చేయించాలని మద్రాస్ హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులు ఎం.వేల్‌మురుగన్ గవర్నర్‌కు లేఖరాశారు.

## గోదావరి పుష్కరాలకు రూ.1000 కోట్లు!

హైదరాబాద్: రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాల్లో సుమారు 560 కి.మీ.ల పరీవాహక ప్రాంతం ఉన్న గోదావరి నది పుష్కరాలు వచ్చే ఏడాది జరగనున్న నేపథ్యంలో కుంభమేళా తరహాలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. ఇందు కోసం బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయించగా అంతకు రెట్టింపు అంటే రూ.వెయ్యి కోట్లతో పనులు చేపట్టాలని నిర్ణయించింది. వివిధ శాఖల నుంచి వచ్చిన ప్రతిపాదనల్ని పరిశీలించిన సీఎం రేవంత్‌రెడ్డి రూ.వెయ్యి కోట్లతో పనులకు మౌఖికంగా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. దీంతో ప్రతిపాదనలకు సంబంధించిన దస్త్రం దేవాదాయశాఖ కమిషనర్ నుంచి ఆ శాఖ మంత్రి కొండా సురేఖ కార్యాలయానికి చేరింది. పుష్కరాల నిర్వహణకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం ఛైర్మన్ శ్రీధర్‌బాబు, ఇతర మంత్రుల దగ్గరికీ ఈ దస్త్రం ఒకట్రెండు రోజుల్లో వెళ్లే అవకాశం ఉంది. ఆ తర్వాత సీఎం సంతకంతో కొద్దిరోజుల్లోనే నిధులు విడుదల అవుతాయని దేవాదాయశాఖవర్గాల సమాచారం. 2027 జులైలో జరిగే గోదావరి పుష్కరాలకు పుష్కర ఘాట్లు, రోడ్లు, ఆలయాల అభివృద్ధి సహా వివిధ రకాల పనుల్ని చేపట్టాల్సి ఉంది. దేవాదాయశాఖను నోడల్ ఏజెన్సీగా ఈ పుష్కరాలకు ప్రభుత్వం నియమించింది. ఏర్పాట్ల కోసం వివిధ శాఖల నుంచి ప్రతిపాదనల్ని ఇప్పటికే తీసుకున్నారు. ఆ తర్వాత కలెక్టర్ల ద్వారా స్థానిక పరిస్థితులు, అవసరాల దృష్ట్యా అక్కడి నుంచీ ప్రతిపాదనల్ని స్వీకరించారు. మొత్తం రూ.6వేల కోట్ల పనులకు ప్రతిపాదనలు వచ్చాయి. ఇందులో ప్రాధాన్య క్రమంలో రూ.వెయ్యి కోట్ల పనులకు సీఎం ఆమోదం తెలిపారు. రాష్ట్ర బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయించిన నేపథ్యంలో మిగతా రూ.500 కోట్లను ఆయా శాఖలకు కేటాయించిన నిధుల నుంచి వాడుకోవాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా భారీగా నిధులు అడగాలని నిర్ణయించినట్లు తెలిసింది. పుష్కరాల నిర్వహణకు దేవాదాయశాఖ కమిషనర్‌ను స్పెషల్ ఆఫీసర్‌గా ప్రభుత్వం నియమించింది.

## గంగుల కార్యాలయంపై భాజపా నాయకుల దాడి

కరీంనగర్; న్యూస్‌టుడే రాంపూర్: కరీంనగర్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయం వద్ద గురువారం తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌పై హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి విలేకరుల సమావేశంలో చేసిన వ్యాఖ్యలపై మండిపడుతూ భాజపా నాయకులు దూసుకొచ్చారు. అంతకు అరగంట ముందే ఎమ్మెల్యే విలేకరుల సమావేశం ముగించుకుని తోటి నాయకులతో కార్యాలయం లోపలి గదిలో ఉండగా బయట ఉన్న కౌశిక్‌రెడ్డి కారు అద్దాలన్నింటినీ భాజపా నాయకులు పగులగొట్టారు. అక్కడే ఉన్న పోలీసులు వారిని నిలువరించే ప్రయత్నం చేసినా ఆగలేదు. దాదాపు 40 మంది వరకు భాజపా నాయకులు, కార్యకర్తలు ఈ దాడిలో పాల్గొన్నారు. ఒక దశలో కౌశిక్‌రెడ్డి ఉన్న గదిలోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించగా అప్రమత్తమైన గన్‌మెన్ ఆయనను గదిలో ఉంచి రక్షణ కల్పించారు. దీంతో భాజపా శ్రేణులు గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంలోని ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. లోపల ఉన్న ఎమ్మెల్యే కౌశిక్‌ను తీవ్ర పదజాలంతో దూషిస్తూ బయటకు రావాలని డిమాండ్ చేశారు. లోపలికి చొచ్చుకు వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అప్పటికే కొందరు కార్యాలయం ఆవరణలోని పూలకుండీలను, కిటికీ అద్దాలను ధ్వంసం చేశారు. పరిస్థితి అదుపు తప్పడంతో కరీంనగర్ ఏసీపీ వెంకటస్వామి నేతృత్వంలోని పోలీసు సిబ్బంది భాజపా నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలను చెదరగొట్టేందుకు లాఠీఛార్జి చేశారు. దాడి చేసిన వారిలో కొందరిని పోలీసులు అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. కౌశిక్‌రెడ్డిని హుజూరాబాద్‌కు పంపించారు.

**దుమారం రేపిన డ్రగ్స్ వ్యాఖ్యలు...**

ఇటీవల కరీంనగర్‌లోని నగల దుకాణంలో జరిగిన దోపిడీపై సోమవారం ఇక్కడకు వచ్చిన కేటీఆర్.. బండి సంజయ్‌ను విమర్శించగా.. ఆయన ప్రతి విమర్శలు చేశారు. ఈ విషయమై భాజపా.. భారాస నాయకుల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఈ క్రమంలోనే గురువారం కౌశిక్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి సంజయ్‌పై తీవ్ర విమర్శలు చేశారు. 'మేము కూడా అనొచ్చు కదా బండి సంజయ్ గారు.. డ్రగ్స్ కలుపుకొని తంబాకు తింటేనే సైడ్ ఎఫెక్ట్ వల్ల జుత్తు ఊడిపోయి గుండు అయిందని నేను అనుకుంటున్నా.. మీకు కూడా డ్రగ్స్ పరీక్షలు చేయాలి' అని చేసిన వ్యాఖ్యలు ఈ దుమారానికి కారణమయ్యాయి. డ్రగ్స్ విషయంలో తమ నేత కేటీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కౌశిక్ తమ నాయకుడిని కించపర్చారని భాజపా శ్రేణులు ఆగ్రహంతో దాడికి పాల్పడ్డాయి.

## విదేశీ విద్యార్థులపై కాల పరిమితి కత్తి!

వాషింగ్టన్: అమెరికా వీసా నిబంధనలను నానాటికీ కఠినతరం చేస్తున్న ట్రంప్ సర్కారు.. అదే బాటలో మరో కీలక నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంతర్జాతీయ విద్యార్థులు ఎఫ్ 1, జె 1 వీసాలపై తమ దేశంలో ఉండే గడువు విషయంలో పరిమితులు విధించే దిశగా అది అడుగులు వేస్తోంది. తాజాగా ప్రతిపాదించిన నిబంధనలు అమల్లోకి వస్తే విద్యార్థి వీసాల గడువు పొడిగించటంలో విద్యాసంస్థల ప్రమేయం ఇంకెంతమాత్రమూ ఉండదు. ఈ విషయంలో ఇమ్మిగ్రేషన్ అధికారులదే తుది నిర్ణయమవుతుంది. ఈ మేరకు 'డ్యురేషన్ ఆఫ్ స్టేటస్ (డీ/ఎస్)' వ్యవస్థను తొలగించే ప్రతిపాదనను సమీక్ష కోసం శ్వేతసౌధానికి చెందిన 'ఆఫీస్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ బడ్జెట్ (ఓఎంబీ)'కు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్ఎస్) ఈ నెల 5న సమర్పించింది. సెప్టెంబరు నుంచి ఈ నిబంధన అమల్లోకి వచ్చే అవకాశాలున్నాయి.

*** ఇప్పుడు నిబంధనలు ఎలా ఉన్నాయంటే..**

గడువు పొడిగింపునకు చట్టబద్ధ కారణాలు ఉన్నాయని నిరూపించుకుంటే.. తమ ఐ20 ఫారంలో పేర్కొన్న ముగింపు తేదీ తర్వాత కూడా ఎఫ్1, జె1 వీసాదారులు అమెరికాలో కొనసాగేందుకు 'డ్యురేషన్ ఆఫ్ స్టేటస్ (డీ/ఎస్)' వ్యవస్థ వీలు కల్పిస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా ప్రభుత్వ అధికారుల అనుమతి పొందనక్కర్లేదు. ఆయా విద్యార్థుల చదువు కొనసాగుతోందని స్కూళ్లు, కళాశాలలు, యూనివర్సిటీలు గుర్తిస్తే చాలు. గడువు పొడిగింపు కోసం తమ విద్యాసంస్థలోని 'డెజిగ్నేటెడ్ స్కూల్ అఫీషియల్ (డీఎస్‌వో)'కు విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటే సరిపోతుంది. డీఎస్‌వో స్వయంగా నిర్ణయం తీసుకుంటారు.

## అమెరికా సైన్యానికి ప్రాణభయం

టెక్సాస్ : ఒకప్పుడు ప్రపంచానికి అజేయ శక్తిగా తనను తాను ప్రకటించుకున్న అమెరికా సైన్యం ఇప్పుడు భూమి అడుగున దాక్కునే స్థితికి చేరింది. డ్రోన్లు, క్షిపణులు, నిరంతర గగన నిఘా... ఇవన్నీ అమెరికా ప్రపంచ యుద్ధాల్లో విస్తృతంగా ఉపయోగించిన పద్ధతులు. కానీ ఇప్పుడు అదే సాంకేతికత అమెరికా సైనిక వ్యవస్థను వెంటాడుతోంది. టెక్సాస్‌లోని ఫోర్ట్ హుడ్‌లో అమెరికా ఆర్మీ నిర్వహించిన తాజా శిక్షణ కార్యక్రమమే దీనికి స్పష్టమైన ఉదాహరణ. భారీ టెంట్ ఆస్పత్రుల బదులు పాత అణు సొరంగాల్లో ఆస్పత్రులు ఏర్పాటు చేసి, డ్రోన్ దాడుల భయంతో వైద్య సిబ్బందిని 'కనిపించకుండా' పని చేయాలని శిక్షణ ఇస్తోంది. ఎప్పుడూ యుద్ధాలను కాంక్షించే అమెరికా... ఇప్పుడు భయంతో ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని అంతర్జాతీయ విశ్లేషకులు చెప్తున్నారు. ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్, సిరియా, లిబియా, ఇరాన్... ఇలా ప్రపంచంలోని అనేక దేశాల్లో అమెరికా సైనిక జోక్యాలు లక్షలాది మంది పౌరుల జీవితాలను ఛిన్నాభిన్నం చేశాయి. ఇప్పుడు అదే అమెరికా... యుద్ధాలలో జరిగే డ్రోన్ దాడులకు వణికిపోవాల్సిన పరిస్థితి వచ్చిందని వారు వివరిస్తున్నారు. డ్రోన్ దాడుల పేరుతో అమెరికా ఇతర దేశాలపై దారుణ దాడులకు దిగింది. విద్యా సంస్థలు, ఆస్పత్రులపై బాంబులు వేసింది. వివాహ వేడుకలను పేల్చింది. అనేక గ్రామాలు నేలమట్టమ య్యాయి. పిల్లలు, మహిళలు సహా లక్షలాది మంది అమాయకులు తమ ప్రాణాలు కోల్పోయారు. ఇటీవల ఇరాన్‌తో యుద్ధంలో ఒక స్కూల్‌పై దాడికి దిగడం, అక్కడ వందల సంఖ్యలో పిల్లలు ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. అయితే అమెరికా మాత్రం ఈ దాడులను తరచుగా సమర్థించుకుంది. కానీ ఇప్పుడు అవే డ్రోన్ దాడులు, యుద్ధాలు అమెరికా సైన్యానికి చేదు వాస్తవాలను పరిచయం చేస్తున్నాయని విశ్లేషకులు చెప్తున్నారు.

**బతికుంటే చాలు..**

అమెరికా సైన్యమే భయంతో భూమి అడుగున దాక్కుంటోందనీ, ఎలక్ట్రానిక్ సంకేతాలు ఆపేస్తోందనీ, వెలుతురుకు కూడా భయపడుతోందని విమర్శలు వినబడుతున్నాయి. టెక్సాస్‌లో జరిగిన శిక్షణా కార్యక్రమం ఒక పెద్ద రాజకీయ, సైనిక సత్యాన్ని బయటపెడుతోందని విశ్లేషకులు చెప్తున్నారు. యుద్ధాలు సృష్టించే అమెరికా, ఇజ్రాయిల్ వంటి దేశాలు చివరికి తమ సొంత యుద్ధ భయాల్లోనే చిక్కుకుంటున్నాయని గుర్తు చేస్తున్నారు. డ్రోన్ల యుగం అమెరికాకు ఒక కఠినమైన పాఠం నేర్పుతోందని వివరిస్తున్నారు. అధునాతన ఆయుధాలు తయారు చేయడం సులువేననీ, కానీ వాటి వల్ల కలిగే భయంతో జీవించడం చాలా కష్టమని చెప్తున్నారు. ప్రపంచంలో తానే సూపర్ పవర్ అనుకునే యూఎస్‌కు ఈ పరిస్థితులు మింగుడు పడనీయడం లేదని విశ్లేషకులు అంటున్నారు.

## అంతరిక్ష రంగంలో సరికొత్త చరిత్ర

హైదరాబాద్: భారత ప్రైవేట్ అంతరిక్ష రంగంలోని హైదరాబాద్ అంకురం స్కైరూట్ ఏరోస్పేస్ సరికొత్త ఘనతను సాధించింది. తాజాగా ఈ సంస్థ రూ.565 కోట్లు (60 మిలియన్ డాలర్లు) సమీకరించి, 'యూనికార్న్' (100 బిలియన్ డాలర్లు/ రూ.9,400 కోట్లకు పైగా విలువైన సంస్థ) హోదాను సొంతం చేసుకుంది. తాజా పెట్టుబడి తర్వాత కంపెనీ విలువ రూ.10,360 కోట్ల (1.1 బిలియన్ డాలర్ల)కు చేరుకుంది. భారత అంతరిక్ష రంగంలో యూనికార్న్ స్థాయికి చేరిన తొలి ప్రైవేట్ సంస్థగా స్కైరూట్ చరిత్ర సృష్టించింది. వచ్చే నెలలో శ్రీహరికోట నుంచి విక్రమ్ 1 రాకెట్ తొలి ప్రయోగానికి సంస్థ సన్నద్ధమవుతున్న తరుణంలో, ఈ భారీ పెట్టుబడులు రావడం గమనార్హం. ఇస్రో మాజీ శాస్త్రవేత్తలు పవన్ కుమార్ చందన, నాగ భరత్ డాకా 2018లో ఈ సంస్థను స్థాపించారు. 2022లో విక్రమ్‌ఎస్ ప్రయోగంతో అంతరిక్షంలోకి రాకెట్‌ను పంపిన తొలి భారతీయ ప్రైవేట్ సంస్థగా పేరుపొందింది. హైదరాబాద్‌లోని 2.5 లక్షల చదరపు అడుగుల మ్యాక్స్‌క్యూ, ఇన్ఫినిటీ క్యాంపస్‌లలోనే రాకెట్లను ఈ సంస్థ అభివృద్ధి చేస్తోంది.

**మూడేళ్లలోనే విలువ రెట్టింపు**

ప్రముఖ టెక్ ఇన్వెస్టర్, అల్ఫాబెట్ ఇంక్ బోర్డు సభ్యుడు రామ్ శ్రీరామ్‌కు చెందిన షెర్పాలో వెంచర్స్, సింగపూర్ ప్రభుత్వ పెట్టుబడి సంస్థ జీఐసీ సంయుక్తంగా ఈ నిధుల సేకరణకు నాయకత్వం వహించాయి. వీటితో పాటు ప్రపంచంలోనే అతిపెద్ద అసెట్ మేనేజ్‌మెంట్ సంస్థ బ్లాక్‌రాక్, గ్రీన్‌కో వ్యవస్థాపకులు, ఆర్కమ్ వెంచర్స్, ప్లేబుక్ పార్ట్‌నర్స్, శాంఫ్వీ ఫ్యామిలీ ఆఫీస్ వంటి ప్రముఖ పెట్టుబడిదారులు ఇందులో పాల్గొన్నారు. ఈ నిధుల సేకరణలో భాగంగా రామ్ శ్రీరామ్ స్కైరూట్ బోర్డులో చేరనున్నారు.

## ఈనెలలోనే కడప ఉక్కుకు శ్రీకారం

అమరావతి: కడప ఉక్కు కర్మాగారం నిర్మాణ పనులను ఈ నెలలోనే ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. 2028 నాటికి ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలన్నది లక్ష్యమన్నారు. రాష్ట్రంలో ఇనుప ఖనిజం నిల్వలు అపారంగా ఉన్నాయని, మరో అరడజను ఉక్కు పరిశ్రమలు వస్తాయని చెప్పారు. పుట్టపర్తి కేంద్రంగా రూ.15 వేల కోట్ల పెట్టుబడితో యుద్ధ విమానాల తయారీ కేంద్రం రాబోతోందన్నారు. ఇక్కడ ఎకోసిస్టమ్ అభివృద్ధి చెందడం ద్వారా ఏరోస్పేస్ హబ్‌గా మారి.. భవిష్యత్తులో సుమారు రూ.లక్ష కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీంతో పాటు డ్రోన్ సిటీకీ ఈ నెల 15న శంకుస్థాపన చేయబోతున్నామని వెల్లడించారు. గురువారం ఉదయం 10.30 గంటలకు సచివాలయంలో ప్రారంభమైన ఏడో కలెక్టర్ల సదస్సు 11 గంటలపాటు సాగింది. సీఎం చంద్రబాబు కీలకోపన్యాసం చేశారు. ముఖ్యాంశాలివీ..

**వినూత్న ఆవిష్కరణలు, బ్రాండింగ్**

రాష్ట్రానికి వచ్చే భారీ ప్రాజెక్టులకు అనుబంధంగా అవసరమైన ఉత్పత్తులు తయారు చేసేలా ఎంఎస్‌ఎంఈల ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయాలి. వినూత్న ఆవిష్కరణలు, బ్రాండింగ్, పరిశోధనకు ప్రాధాన్యమిస్తే ఎకోసిస్టమ్ అభివృద్ధి చెందుతుంది. ఉదాహరణకు.. రాష్ట్రంలో బీపీసీఎల్ చమురుశుద్ధి కర్మాగారం ఏర్పాటు కానుంది. ఆ కంపెనీకి ఎలాంటి ఉత్పత్తులు ఎంఎస్‌ఎంఈల నుంచి అవసరమో ఆ జిల్లా యంత్రాంగం గుర్తించాలి. అనకాపల్లిలో ఆర్సెలార్ మిత్తల్ ఉక్కు కర్మాగారం ఏర్పాటవుతోంది. స్టీల్ సిటీ అవసరాలకు అనుగుణంగా ఎంఎస్‌ఎంఈలను తయారు చేసుకోవడంపై దృష్టి సారించాలి. గూగుల్ డేటా సెంటర్ రావడంతో ఏసీల తయారీ సంస్థ క్యారియర్ కూడా ఏపీకి వచ్చింది. డేటా సెంటర్లు, క్వాంటమ్ కంప్యూటింగ్ కేంద్రానికి అవసరమైన బల్క్ చిల్లర్స్‌ను రాష్ట్రంలో ఏర్పాటైన సంస్థలే సరఫరా చేస్తాయి. అమరావతిలో క్వాంటమ్ సెంటర్ పనిచేయడం ప్రారంభిస్తే వాటికి అవసరమైన హార్డ్‌వేర్ పరికరాలు ఉత్పత్తి చేసే ఎకోసిస్టమ్ వస్తుంది. ఈ ఎకోసిస్టమ్‌లో ఎంఎస్‌ఎంఈలు కీలకంగా ఉండాలి. పెట్టుబడులు రావాలంటే భూములు అందుబాటులో ఉండటం కీలకం. ఈ విషయంలో ఏమైనా ఇబ్బందులు వస్తే వెంటనే పరిష్కరించే వ్యవస్థ ఉండాలి.

# ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతున్నందుకే కేటీఆర్ హరీష్ రావులపై విమర్శలు



నల్లగొండ, ప్రజాస్ఫూర్తి: కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజలకు వివరిస్తున్నందుకే కేటీఆర్, హరీష్ రావు లపై కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆరోపించారు. గురువారం నల్లగొండ జిల్లా పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించిన నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకుల భాష చాలా దారుణంగా ఉందని ప్రభుత్వాన్ని ప్రశ్నించిన నాయకులపై పోలీసు యంత్రాంగంతో అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నా రు. మోసపూరిత మాటలు, అమలు కానీ హామీలతో కాంగ్రెస్ గద్దెనెక్కి కూర్చుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజలకు వివరిస్తున్నందుకే కేటీఆర్, హరీష్ రావు లపై కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని అన్నారు. భూకబ్జాలు, రౌడీ రాజకీయాలు, హత్యా రాజకీయాలు ప్రోత్సహించే ఎమ్మెల్యేలకు విప్ పదవులు ఇచ్చి వారిని కేవలం బిఆర్ఎస్ నాయకులను విమర్శలు చేయాలనే సీఎం ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నోరుకు అడ్డు అదుపు లేకుండా పోయిందని ఉద్యమ నాయకుడు హరీశ్ రావును విమర్శించే స్థాయి బీర్ల అయిలయ్యకు లేదని హరీష్ రావు లాంటి వ్యక్తుల గురించి మాట్లాడేటపుడు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని అన్నారు. రియల్ ఎస్టేట్ కంపెనీల పేరిట యాదాద్రి భువనగిరి జిల్లాలో వందల కుటుంబాలను రోడ్డున పడేసిన చరిత్ర బీర్ల అయిలయ్యదని 2023 ఎన్నికల అఫిడవిట్ లో కేవలం 30 ఎకరాలే ఉన్నట్లు చూపెట్టిన వ్యక్తికి రెండున్నరేళ్ల లో వందల ఎకరాల భూములు ఎక్కడి నుండి వచ్చాయి భూ భారతి రికార్డులో బీర్ల అయిలయ్య కుటుంబ సభ్యుల పేరిట కేవలం మూడు గ్రామాల్లోనే 250 ఎకరాల భూమి ఆయనకు ఎలా వచ్చిందని ప్రశ్నించారు.దమ్ముంటే సీఎం రేవంత్ రెడ్డి భూ దందాల అయిలయ్య పైన ఈడి, సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. నల్లగొండ జిల్లా పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న బెదిరింపులు, భూ కబ్జాలలో నకిరేకల్ ఎమ్మెల్యే హస్తం ఉంది దీనిపైన పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టిఆర్ఎస్ చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## ఈవీఎం గోదాం ను పరిశీలించిన కలెక్టర్



జనగామ, ప్రజాస్ఫూర్తి : భారత ఎన్నికల సంఘం మార్గ దర్శకాల ప్రకారం నెలవారీ తనిఖీలలో భాగంగా, జిల్లా సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో ఉన్న ఈవీఎం గోదాంను గురువారం, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షా లోమ్ తో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పనితీరు, అగ్నిమాపక ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు. భద్ర తా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందికి కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ పరశీలన లో ఆర్డీఓ గోపీరాం, తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీధర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## పట్టుదలతోనే ఉన్నత శిఖరాలు సాధ్యం

* **మంచి మార్కులు సాధించిన పోలీసు సిబ్బంది పిల్లలకు ఎస్పీ అభినందనలు**



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి మార్కులు సాధించిన జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పిల్లలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు. గురువారం జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 63 మంది విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుచేసుకుంటూ, భవిష్యత్తులో సాధించాలనుకుంటున్న లక్ష్యాలను వివరించారు. ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఎస్పీ రోహిత్ రాజు, పోలీస్ శాఖలో అహర్నిశలు ప్రజలకు సేవలందిస్తూ కుటుంబ భవిష్యత్తు కోసం కష్టపడుతున్న తల్లిదండ్రుల త్యాగాన్ని పిల్లలు గుర్తించాలన్నారు. పట్టుదల, క్రమశిక్షణ, ఆత్మస్థైర్యం ఉంటే ఎలాంటి లక్ష్యాన్నైనా సులభంగా సాధించవచ్చని చెప్పారు. పోలీస్ కుటుంబంలో పెరిగిన తన బాల్యం నుంచి ఐపీఎస్ సాధించే వరకు ఎదురైన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెమొంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, వన్‌టౌన్ సీఐ కరుణాకర్, త్రీటౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎంటీవో సుధాకర్, హోంగార్డ్స్ ఇంచార్జ్ ఆర్ఐ నరసింహారావు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, అడ్మిన్ ఆర్ఐ లాల్‌బాబు తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, మజ్జిగ పంపిణీ



నల్లగొండ, ప్రజాస్ఫూర్తి : వాసవి క్లబ్ కేసి జిఎఫ్ నల్గొండ ప్రెసిడెంట్ మిట్టపల్లి వాత్సవ్ జన్మదినం సందర్భంగా గురువారం స్థానిక ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో రోగులకు పండ్లు మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం చెరువుగట్టు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో యాచకులకు పేదలకు అన్నదాన వితరణ చేశారు. తదుపరి చెరువుగట్టులోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వాసవి క్లబ్ గవర్నర్ సతీష్, ఐ ఈ సి మెంబర్ కోటగిరి రామకృష్ణ లు మాట్లాడుతూ వాసవి క్లబ్ సభ్యుల వివాహ వార్షికోత్సవాలు జన్మదినాల సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తుంటారని మానవసేవే మాధవసేవ అన్నారు. వాత్సవ్ జన్మదినము సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హర్ష, డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ మల్లిక, నేస్తం సొసైటీ అధ్యక్షుడు వెంకన్న, శీను,రవి,యాదయ్య క్యాబినెట్ సెక్రటరీ నూనె కిషోర్ కుమార్, వైస్ గవర్నర్ తాళ్లపల్లి రాము, వాసవి క్లబ్ కేసి జిఎఫ్ కార్యదర్శి మురారిశెట్టి శంకర్, కోశాధికారితాడి శెట్టి సంతోష్, వాసవి క్లబ్ స్ఫూర్తి ప్రెసిడెంట్ సంతోషిని, కార్యదర్శి మురారి శెట్టి నందిని, కోశాధికారి తాడిచెట్టి విజయ, కోటగిరి దైవ దినం, గోవింద్ బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యువజన శాఖ ఆధ్వర్యం లో భారీ జాబ్ మేళా : కె.కోదండ రాములు

జనగామ, ప్రజాస్ఫూర్తి, : ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఇంటర్మీడియేట్ నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు విద్యా ర్హత కలిగిన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు భారీ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి కె.కోదండరాములు గురువారం తెలిపారు. ఈ జాబ్ మేళాలో మార్కెటింగ్, ఫైనాన్స్, బ్యాంకింగ్, హెల్త్ కేర్, ఐటీ బిజి నెస్ సర్వీసెస్, కస్టమర్ సర్వీస్, స్పిటాలిటీ,డిజిటల్ మీడియా, లాజిస్టిక్స్ తదితర రంగాలకు చెం దిన 50 కి పైగా ప్రముఖ సంస్థలు పాల్గొని ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలకు చెందిన జనగామ, హన్మకొండ, వరంగల్, ములుగు, భూపాల పల్లి మరియు మహబూబాబాద్ జిల్లాల నిరుద్యోగ యువత కోసం నేడు హనుమకొండ లోని బాల సముద్రం, కొత్త బస్టాండ్ సమీపం లోని కాళోజి కళాక్షేత్రంలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. జాబ్ మేళాలో పాల్గొన దలచిన అభ్యర్థులు ప్రజాపాలన అధికారిక వెబ్‌సైట్ లేదా సంబంధి త క్యూ ఆర్ కోడ్ ద్వారా ఆన్‌లైన్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. జిల్లాకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అధిక సంఖ్య లో పాల్గొ నాలని అయన కోరారు. ఇతర వివరాలకు జిల్లా యువజన, క్రీడ ల అధికారి కార్యాలయాన్ని 9182552593 నంబర్‌లో సంప్ర దించవచ్చని తెలిపారు.

## నాచారం చెక్ డాంలో పడి ముగ్గురు యువకులు మృతి





మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం, ప్రజాస్ఫూర్తి : స్నానం చేయడానికి చెక్ డాంకు వెళ్లిన ముగ్గురు యువకులు ఈత రాకపోవడంతో ఊపిరాడక మృతి చెందిన సంఘటన నర్సాపూర్ పట్టణంలో తీవ్ర విషాదాన్ని నింపింది. తుఫ్రాన్ పోలీస్ స్టేషన్ లో జరిగిన ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణానికి చెందిన నర్సాపూర్ పట్టణానికి చెందిన ప్రశాంత్ యాదవ్, వికాస్, ఆనంద్ రెడ్డి తూప్రాన్ లో జరిగిన ఓ వివాహ వేడుకకు హాజరయ్యారు.అనంతరం స్నానం చేయడానికి వెళ్ళిన ముగ్గురు యువకులు ఈత రాకపోవడంతో ఊపిరాడక ముగ్గురు మృతి చెందారు. రాత్రి అయినా ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందినా కుటుంబ సభ్యులు వారి ఫోన్ లకు ఫోన్లు చేసినా తీయకపోవడంతో ఘటన స్థలానికి చేరడంతో విషయం బయటపడింది. ముగ్గురు కూడా నర్సాపూర్ పట్టణానికి చెందిన వారు. కాగా ఇందులో వికాస్ కు వివాహం జరిగింది. ప్రశాంత్ యాదవ్, ఆనందులకు వివాహం జరగలేదు. కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తూప్రాన్ పోలీసులు తెలిపారు. ముగ్గురు యువకుల మృతితో నర్సాపూర్ పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ధాన్యం కొనుగోలు, రవాణా వేగంగా పూర్తి చేయాలి

* **జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



జనగామ, ప్రజాస్ఫూర్తి : అకాల వర్షాల నేపథ్యం లో ధాన్యం కొనుగోలు, రవాణా ప్రక్రియ వేగవంతంగా నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు.గురువారం లింగాల ఘణపురం మండలం నెల్లూట్ల, వనపర్తి, దేవరుప్పుల మండలం దరావత్ తండా, సీతారాంపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పరిశీ లించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు ఎంత ధాన్యం కేంద్రాలకు వచ్చింది, ఎంత మందికి టోకెన్లు జారీ చేశారు, ఎంత మేర కొనుగోలు జరిగింది, లారీలు ఏ సమయంలో వస్తున్నా యో, లోడింగ్-అన్‌లోడింగ్ కు ఎంత సమయం పడుతోందని కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేంద్రానికి ట్రక్కులు కేటాయించినట్లు పేర్కొన్న కలెక్టర్, లారీలతో పాటు కేంద్ర నిర్వాహకుల తరపున ఒక ప్రతినిధి తప్పనిసరిగా మిల్లుల వరకు వెళ్లి, ధాన్యం త్వరగా అన్‌లోడ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా ఉండేందుకు, కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైతులు తమ సొంత వాహనాల్లో నే మిల్లులకు తరలించుకునే అవకాశాన్ని కల్పించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతు లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేంద్రాల్లో గాని, మిల్లుల వద్ద గాని ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే రాతపూర్వకంగా తమ దృష్టికి తీసుకురావాలని, తక్షణ చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు.అనంతరం సీతారాం పూర్ లోని మైనర్ ఇరిగేషన్ ట్యాంక్ వద్ద జరుగుతున్న గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను కలెక్టర్ పరిశీలించారు. పెండింగ్ పనుల వివరాలు అడిగి తెలుసుకుని, కమ్యూనిటీ వర్క్స్ కు ప్రాధాన్యత ఇవ్వాలని అధికా రులకు సూచించారు. గ్రామీణ ఉపాధి హామీ పనుల ద్వారా ఎక్కువ మంది కూలీలకు ఉపాధి కల్పించాలని అన్నారు. ట్యాంక్ నుంచి తీసిన పూడిక మట్టిని ఎక్కడికి తరలిస్తున్నారని అడగ గా, అక్కడున్న రైతులు తమ పొలాల్లో వేసుకునేందుకు తీసు కెళ్తున్నట్లు తెలిపారు.

## రూ.3.5 లక్షల లంచంతో ఎఫ్‌డీఓ, డీఆర్ఓ పట్టివేత

* **భద్రాచలం అటవీ శాఖ కార్యాలయంలో ఏసీబీ దాడులు**



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అటవీ శాఖలో మరో అవినీతి వ్యవహారం వెలుగుచూసింది. రూ.3.5 లక్షల లంచం తీసుకుంటుండగా భద్రాచలం ఎఫ్‌డీఓ సుజాత, చర్ల ఇన్‌చార్జ్ డీఆర్ఓ కృష్ణయ్యలను ఏసీబీ అధికారులు గురువారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ ఆధ్వర్యంలో ఈ దాడులు నిర్వహించారు. చర్ల మండలం పూసుగుప్ప ప్రాంతంలో రహదారి పనుల సమయంలో కొన్ని చెట్లు దెబ్బతిన్న ఘటనపై కేసు నమోదు కాకుండా చూసేందుకు ఎఫ్‌డీఓ సుజాత రూ.10 లక్షలు డిమాండ్ చేసినట్లు సమాచారం. బాధితులతో ఒప్పందం మేరకు తొలి విడతగా రూ.3.5 లక్షలు తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు భద్రాచలం అటవీ శాఖ కార్యాలయంలో దాడి చేసి ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ఇదిలా ఉండగా, గతంలో కొత్తగూడెం అటవీ అభివృద్ధి సంస్థలో కూడా ఓ జిల్లా స్థాయి అధికారి రూ.3.5 లక్షల లంచం తీసుకుంటూ పట్టుబడిన ఘటన సంచలనం సృష్టించింది. వరుస అవినీతి ఘటనలతో అటవీ శాఖపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.అవినీతి సంబంధిత ఫిర్యాదుల కోసం ప్రజలు 1064 టోల్‌ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని ఏసీబీ అధికారులు సూచించారు.

## మైనారిటీ స్టడీ సర్కిల్లో సివిల్ సర్వీసెస్ ఉచిత శిక్షణ

జనగామ, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్, మైనార్టీల సంక్షేమ శాఖ, హైదరాబాద్ ఆధ్వర్యంలో యూ పిఎస్సి, సిఎస్ఏటి - 2026 పరీక్షకు సంబంధించి 2026 27 విద్యా సంవత్సరానికి మైనారిటీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. రిజర్వేషన్ నిబంధనల ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33 శాతం సీట్లు, అన్ని రిజర్వ్ కేటగిరీ లలో వికలాంగులకు 5 శాతం సీట్లు కేటాయిం చనున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్ లో మొదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులందరూ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశాలు పూర్తిగా మెరిట్ ప్రాతి పదికన ఉంటాయని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన సాధారణ లేదా ప్రొఫెష నల్ డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీ అభ్యర్థులు యూ పిఎస్సి, సిఎస్ ఏటి - 2026 ప్రవేశ పరీక్ష కోసం 7వ తేదీ నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపా రు. దరఖాస్తులను తెలంగాణ మైనారిటీ స్టడీ సర్కిల్ దరఖాస్తు వెబ్‌సైట్ https://cet.Cgg. gov.in tmreis // ద్వారా సమర్పించవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ ఈ నెల 31న కాగా, ప్రవేశ పరీక్షను జూన్ 14న రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలలో గల తెలం గాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.అభ్యర్థుల తల్లిదండ్రు ల వార్షిక ఆదాయం రూ.5 లక్షల కన్నా తక్కువగా ఉండాలి, అర్హత కలిగిన మైనారిటీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని కలెక్టర్ కోరారు.

## రాష్ట్ర రజక సంఘం కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గా అజయ్ కుమార్



కూకట్ పల్లి, ప్రజాస్ఫూర్తి : రాష్ట్ర రజక సంఘం కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గా కూకట్ పల్లి కి చెందిన ఎన్ఎస్యుఐ రాష్ట్ర నాయకులు డాక్టర్ దాసరి రాజు. అజయ్ కుమార్ నియమితులయ్యారు. గురువారం ఈ నియామక పత్రాన్ని రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి చైర్మన్ పదవి కట్ట పెట్టినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు. రజక సంఘం కుటుంబ సభ్యులకు ఆర్థికంగా రాణించెల రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందేల వారి ఎదుగుదలకు తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## మే 8 నుండి సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం

* **మహబూబాబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు బి అజయ్ సారథి రెడ్డి"**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్సీఏ ఆధ్వర్యంలో వరంగల్ డిస్టిక్ క్రికెట్ అసోసియేషన్ డబ్ల్యూ డి సి ఏ సహకారంతో మే 8 నుండి సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం అవుతుందని మహబూబాబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు బి అజయ్ సారథి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులు సమ్మర్ క్రికెట్ కోచింగ్ లో పాల్గొని తమ యొక్క క్రీడా ప్రతిభను పెంచుకోవాలన్నారు ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం క్యాంప్లో క్రికెట్కు కావాల్సిన మెలుకువలు నేర్పుతున్నట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా క్యాంపు ద్వారా క్రికెట్ మెలకువలు నేర్చుకొని భవిష్యత్తులో ఐపీఎల్, రంజి జాతీయ జట్టుకు ఆడే విధంగా క్రీడాకారులు తమ ప్రతిభను మెరుగుపరచుకోవాల్సిందిగా మీ అజయ్ సారథి రెడ్డి కోరారు.ఈ సందర్భంగా అసోసియేషన్ చీఫ్ కోచ్ మెతుకు కుమార్, బి సాద్విత్ రెడ్డి సహాయకులు సంతోష్ వినయ్ లను సంప్రదించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.సంప్రదించవలసిన నెంబర్లు మెతుకు కుమార్ 9885267524,బి, సాద్విత్ రెడ్డి.9848338036.

## రాజకీయంలో విమర్శలు ప్రతి విమర్శలు సహజం

* **ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు స్థానం లేదు.**



హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి : ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు స్థానం లేదు. విమర్శలు ప్రతి విమర్శలు రాజకీయాల్లో సర్వ సాధారణం. నాయకులు హుందాతనంతో వ్యవహరించాలి. వ్యక్తిగత విమర్శలకు తావు లేదు.కొంత మంది నాయకులు వ్యక్తిగత విమర్శలకు దిగడం వల్లే ఇటువంటి పరిస్థితులు తలెత్తుతున్నాయి. నాయకులంతా ఓట్లేసిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా ఉండాలి. ప్రజా ప్రతినిధులు ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించాలి.ప్రజా ప్రతినిధుల ఇళ్ల పై మరో ప్రజా ప్రతినిధుల కార్యకర్తలు దాడులకు దిగడం సరికాదు. చౌకబారు ప్రచారం కోసం దిగజారుడు మాటలు మాట్లాడడం సరికాదు. ఎవరి మనసైన నొచ్చుకుంటే దీటుగా సమాధానం చెప్పాలి కానీ దాడులకు దిగడం సరికాదు. నాయకులు ఎవరైనా తమ కార్యకర్తలను అదుపు చేసుకోవాలి. భౌతిక దాడులకు దిగుతున్న కార్యకర్తలపై క్రమశిక్షణ చర్యలు తీసుకొని తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని మంత్రి తెలిపారు.

## అప్పుల ఊబి నుంచి బయటపడండి

* **రైతులకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పిలుపు"**

మహబూబాబాద్,ప్రజాస్ఫూర్తి : ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వేధింపుల నుండి, సంస్థాగతయేతర రుణదాతల నుండి తీసుకున్న అధిక వడ్డీ రుణాలతో సతమతమవుతున్న రైతులకు ఉపశమనం కలిగించే లక్ష్యంతో ఋణ మార్పిడి పథకం రూపొందించబడిందని అప్పుల ఊబి నుండి రైతులను రక్షించడానికి అందుబాటులో ఉన్న చట్టపరమైన మరియు ఆర్థిక వనరులపై ప్రతి ఒక్క రైతు అవగాహన కలిగి ఉండాలని న్యాయవాది యాసాడి చెన్న మల్లా రెడ్డి అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం కేసముద్రం మండలం, తాళ్లపూస పల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది మాట్లాడుతూ ప్రైవేట్ వ్యక్తుల వద్ద తీసుకున్న అధిక వడ్డీ రుణాలను, తక్కువ వడ్డీతో కూడిన బ్యాంకు రుణాలుగా ఎలా మార్చుకోవచ్చో వివరించారు.రైతులు తమకు ఎలాంటి న్యాయపరమైన సమస్యలున్నా జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయాన్ని సంప్రదించాలని లేదా హెల్ప్‌లైన్ నంబర్ 15100 సంప్రదించాలని కోరారు. ఈ



కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పలయ్య, రైతులు పాల్గొన్నారు

# ఎన్ హెచ్ ఎం ఉద్యోగి షేక్ జమాల్ కుటుంబానికి న్యాయం చేయాలి

* **అదనపు కలెక్టర్, డిఎంహెచ్ఓ లకు వినతి**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : డోర్నకల్ మండలం, అమ్మపాలెం గ్రామానికి చెందిన షేక్ జమాల్ గత 18 సంవత్సరాలుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, డోర్నకల్ లో నైట్ వాచ్మెన్ (ఎన్ హెచ్ ఎం ఉద్యోగి)గా విధులు నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ వచ్చాడు.గత కొన్ని నెలలుగా ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు జీతాలు సమయానికి అందకపోవడంతో మిత్తికి తెచ్చిన అప్పు కట్టలేక, తీవ్ర ఆర్థిక ఇబ్బందుల కారణంగా కుటుంబ పోషణ భారాన్ని మోయలేక మనస్థాపానికి గురైన షేక్ జమాల్ 13 మార్చి 2026న డోర్నకల్ పిహెచ్సి లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. షేక్ జమాల్ మరణంతో వారి కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. కుటుంబ పోషణ బాధ్యత మొత్తం ప్రస్తుతం వారి కుమారుడిపై పడింది. ఈ నేపథ్యంలో ఎన్ హెచ్ ఎం జేఏసీ మహబూబాబాద్ జిల్లా నాయకుల ఆధ్వర్యంలో షేక్ జమాల్ భార్య షేక్ సుల్తానా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అనిల్ కుమార్ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎన్ హెచ్ ఎం జేఏసీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దుంగ్రోతు కుమార్ నాయక్ మాట్లాడుతూ, రెక్కాడితెగాని డొక్కాడని పరిస్థితి ఈ పేదకుటుంబానిది.కుటుంబాన్ని పోషించే పెద్దదిక్కే చనిపోవడం వల్లకుటుంబం రోడ్డున పడింది, కావున షేక్ జమాల్ కుటుంబానికి ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు, వారి కుమారుడికి కారుణ్య నియామకం కింద ఎన్ హెచ్ ఎం విభాగంలో ఉద్యోగం కల్పించి జమాల్ కుటుంబానికి న్యాయం చేయాలని కోరాడు.అలాగే భవిష్యత్తులో ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు జీతాలు సమయానికి చెల్లించే విధంగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశాడు.ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డా. కందుల నాగరాజు, ఉపాధ్యక్షురాలు దార్ల జ్యోతి, ఆర్గనైజింగ్ జాయింట్ సెక్రటరీ మంద సువర్ణ, కన్వీనర్ నీలమ్మ, హరిత, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

# 11 నుంచి వేసవి శిక్షణ శిబిరం




కూసుమంచి, ప్రజా స్ఫూర్తి: వేసవిలో పిల్లలు టీవీ, మొబైల్ ఫోన్లకు పరిమితం కాకుండా, వారిలో సృజనాత్మకత, శారీరక దృఢత్వం, క్రమశిక్షణను పెంచడమే లక్ష్యంగా పీఎంశ్రీ కూసుమంచి ఉన్నత పాఠశాలలో ఈ నెల 11నుంచి 25 వరకు ఉచిత వేసవి శిబిరం ప్రారంభించనున్నట్లు ఎంఈవో , పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయల వీరస్వామి తెలిపారు. వేసవి సెలవుల్లో విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించడానికి ప్రభుత్వం ఆదేశాల ప్రకారం ఉదయం 8:00 నుంచి 12:00 గంటల వరకు శిబిరం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ శిబిరాల్లో డ్యాన్స్, సంగీతం, , డ్రాయింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, క్రీడలు ,యోగా క్రాఫ్ట్ వంటి అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నారు. విద్యార్థులకు స్నాక్స్, మధ్యాహ్నం భోజనం సదుపాయం కల్పించారు. జిల్లాలోనిలన 6 నుంచి 9 తరగతి వరకు చదివే విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వర్ష సూచన రైతులు జాగ్రతలు తీసుకోండి

* **కూసుమంచి మండల ఏవో వాణి**



కూసుమంచి, ప్రజాస్ఫూర్తి: వాతావరణ సమాచారం ప్రకారం శుక్రవారం సాయంత్రం నుండి నిరంతరాయంగా వర్షాలు పడే అవకాశం ఉన్నందున కూసుమంచి మండలంలోని రైతులు ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిని రామడుగు వాణి సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో, కల్లాలలో ఆరబోసిన ధాన్యం, మొక్కజొన్నలు తడవకుండా పట్టాలతో కప్పుకోవాలని చెప్పారు. తేమ సమస్య తలెత్తకుండా రైతులు జాగ్రత్తలు పాటించాలని కోరారు.

# తల్లిదండ్రులు మందలించారని మనస్తాపంతో విద్యార్థిని ఆత్మహత్య



ప్రజాస్ఫూర్తి, జన్నారం : చదువుకోమని తల్లిదండ్రులు మందలించారని మనస్తాపం చెందిన డిగ్రీ విద్యార్థిని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన జన్నారం మండలంలోని రోటిగూడ గ్రామంలో చోటుచేసుకుంది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై ఉదయ్ కిరణ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రోటిగూడ గ్రామానికి చెందిన మోత్కూరి లక్ష్మీనారాయణ గౌడ్ (53) కుమార్తె మోత్కూరి అక్షయ (19) లక్సెట్టిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫస్ట్ ఇయర్ చదువుతోంది. ప్రస్తుతం వార్షిక పరీక్షలు జరుగుతున్నాయి. అక్షయ ఇంట్లో తరచూ టీవీ చూస్తూ ఉండేది. ఫస్ట్ సెమిస్టర్‌లో మార్కులు తక్కువ రావడంతో తల్లిదండ్రులు చదువుకోమని సూచించారు. ఈ క్రమంలో మే 3వ తేదీ ఉదయం 9:30 గంటలకు పనికి వెళ్లే ముందు తల్లిదండ్రులు "పరీక్షలు జరుగుతున్నాయి, టీవీ చూడకుండా పుస్తకం పట్టి చదువుకో. నేను, అమ్మ కూలి పనులు చేసి కష్టపడుతున్నాం" అని మందలించి టీవీ ఆఫ్ చేసి వెళ్లారు. వారు వెళ్లిన కాసేపటికి అక్షయ మనస్తాపంతో ఇంట్లోకి వెళ్లి తలుపు వేసుకొని గదిలో పంటకు కొట్టే గడ్డి మందు తాగింది.బయటకు వచ్చి వాంతులు చేసుకుంటుండగా చూసిన నాయనమ్మ లక్ష్మి, పక్కనే ఉన్న బాబాయి మోత్కూరి శ్రీనివాస్‌కు తెలిపింది. వెంటనే తండ్రి లక్ష్మీనారాయణకు ఫోన్ చేశారు.తండ్రి, బాబాయి ఇద్దరూ అక్షయను జన్నారంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుండి కరీంనగర్‌లోని సన్‌రైజ్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున 3:55 గంటలకు అక్షయ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.మృతురాలి తండ్రి లక్ష్మీనారాయణ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జన్నారం ఎస్సై గుర్రం ఉదయ్ కిరణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# యూరియా వాడకాన్ని తగ్గించు భూసారాన్ని పెంచు

* **కలమడుగులో రైతులకు శాస్త్రవేత్తల అవగాహన**



ప్రజాస్ఫూర్తి ,. జన్నారం : రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు మండలంలోని కలమడుగు గ్రామంలో గురువారం రోజున పర్యటించారు. రాబోవు వానాకాలం సాగుకు రైతులను సన్నద్ధం చేసే లక్ష్యంతో 'యూరియా వాడకాన్ని తగ్గించు భూసారాన్ని పెంచు' అనే అంశంపై రైతులకు సమగ్రంగా అవగాహన కల్పించారు.సేంద్రియ వ్యవసాయం, ఎరువుల వాడకం, ముఖ్యంగా నత్రజని ఎరువుల వాడకం తగ్గింపు అధిక యూరియా వాడకం వల్ల భూసారం దెబ్బతింటుందని, పచ్చిరొట్ట, సేంద్రియ ఎరువుల వాడకంతో నేలలో సూక్ష్మ పోషకాలు పెరిగి భూసారం మెరుగుపడుతుందని సూచించారు. చౌడు నేలలను సరిచేసుకునే పద్ధతులను వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిణి దివ్య, సర్పంచ్ బొంతల నాగమణి మల్లేష్ మరియు 50 మంది ఆదర్శ రైతులు పాల్గొన్నారు.

# నీడిగొండ లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

**: ఎమ్మెల్యే కడియం**



జనగామ / రఘునాథపల్లి, ప్రజాస్ఫూర్తి : జిల్లా లోని రఘునాథపల్లి మండలం నీడి గొండ గ్రామంలో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన సీ.సీ రోడ్డు ను గురువారం మాజీ, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించా రు. అలాగే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, పీఏ సీఎస్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసి న ధాన్యం కొనుగో లు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం కట్టు బడి ఉందని, ప్రజలకు అవసర మైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు చర్యలు కొనసాగుతు న్నాయని ఎమ్మెల్యే తెలిపారు.

# స్నేహ సమ్మర్ హాలిడేస్ క్యాంపును విజయవంతంగా నిర్వహించాలి

* **స్థానిక సంస్థల అదరపు కలెక్టర్ భాస్కరరావు**




భువనగిరి, ప్రజాస్ఫూర్తి : గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "స్నేహ - సమ్మర్ హాలిడేస్ క్యాంప్" కార్యక్రమం అమలుపై జిల్లా స్థాయి కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యరమానికి అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... బాలికల భద్రత, పోషణ, సాధికారత మరియు ఆరోగ్య పరిరక్షణ లక్ష్యాలతో చేపడుతున్న "స్నేహ" కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత. అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాలలోని కిశోర బాలికలకు అవగాహన కల్పిస్తూ, వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదపడే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ పెట్టి మంచి నడవకను పిల్లలకు అలవర్చాలని , తల్లిదండ్రులు క్రమశిక్షణతో ఉంటే పిల్లలు కూడా అదే క్రమశిక్షణతో ఉంటారన్నారు.ఈ కార్యక్రమం విజయవంతానికి మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, పోలీస్ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ సమ్మర్ హాలిడేస్ క్యాంపుల ద్వారా కిశోర బాలికలకు ఆరోగ్య పరిరక్షణ, పరిశుభ్రత, పోషకాహారం, బాల్య వివాహాల నివారణ, వ్యక్తిత్వ వికాసం, జీవన నైపుణ్యాలు మరియు నాయకత్వ లక్షణాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, యోగా, కళా నైపుణ్యాల అభివృద్ధికి సంబంధించిన శిక్షణలు కూడా అందించనున్నట్లు పేర్కొన్నారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో శోభారాణి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి మనోహర్, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు,జిల్లా విద్య శాఖ అధికారి సత్యనారాయణ, యువజన క్రీడలు అధికారి ధనాంజనేయులు, జిల్లా సమాఖ్య ప్రధాన కార్యదర్శి పల్లవి, కోశాధికారి అలివేలు అన్ని మండలాల ఏపీఎంలు, అంగన్వాడీ టీచర్లు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో ఎంపీడీవోల పాత్ర కీలకం

* **క్షేత్రస్థాయిలో నిత్యం తనిఖీలు నిర్వహించాలి,**
* **జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్,**



మహబూబాబాద్,ప్రజాస్ఫూర్తి : గ్రామాల అభివృద్ధిలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారుల పాత్ర కీలకం అని, ప్రతిరోజు క్షేత్రస్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సానిటేషన్, త్రాగునీరు సరఫరా, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాల అమలు, పెన్షన్ పరిశీలన ఆమోదం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి, ఓవర్ వాటర్ హెడ్ ట్యాంకర్, పరిశుభ్రత, మిషన్ భగీరథ నీరు సరఫరా, తదితర ప్రతి విభాగానికి సంబంధించిన పనులలో గ్రామపంచాయతీ కార్యదర్శులను భాగస్వామ్యులను చేస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీడీవోలకు సూచించారు,పేదవాడి సొంత ఇంటి కల సహకారం చేయడం కోసం ప్రభుత్వం కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరును నిబంధన ప్రకారం కమిటీల ద్వారా మంజూరు చేసి అందించాలని ఇప్పటికే మంజూరు చేసిన వాటి వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు,మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన నీరును అందిస్తూ ఇతర నీటి వనరులను ఏర్పరుచుకోవాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు,గ్రామస్థాయిలో ఉన్న ప్రతి ఓవర్ హెడ్ ట్యాంకులు క్లీన్ చేపిస్తూ ఉండాలని, శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు, గ్రామస్థాయిలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని, లేబర్ టర్నోవర్ పెంచాలని తెలిపారు,అంతర్గత రోడ్ల, అభివృద్ధి పనులు పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు, క్రీడా ప్రాంగణాలు, తదితర సదుపాయాలను ప్రజలకు అందిస్తూ పచ్చదనం పరిశుభ్రత పాటించాలని తడి చెత్త పొడి చెత్త వేరు చేసే విధంగా ప్రతిరోజు ఉదయం కార్యక్రమాలు నిర్వహించాలన్నారు,గ్రామాలు, పట్టణాల అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకంగా ఉండాలని, అందుకు అంకిత భావంతో పనిచేయాలని సూచించారు,ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో, (హౌసింగ్ పీడీ) పురుషోత్తం, అన్ని మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీకి నజరానా.. రైతులకు జరిమానా

: **వడ్ల కుప్పల వద్ద రైతుల గుండెలు ఆగిపోతున్నా.. రేవంత్ గుండె కరగట్లేదు**
- **చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ నేను కొనుగోలు కేంద్రం సందర్శన**
- **బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు**





చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: రాష్ట్రంలో వసూలైన పన్నులను కేంద్రానికి పన్ను రూపంలో రేవంత్ రెడ్డి ఢిల్లీకి నజరానా కడుతూ.. రైతుబంధు వేయకుండా, అన్ని విధాలుగా ఇబ్బందులకు గురిచేస్తూ రైతులకు జరిమానా వేస్తున్నాడని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు ఆరోపించారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన సందర్శించారు. ధాన్యం కుప్పలను పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నెల రోజులు గడుస్తున్నా వడ్లు కొనుగోలు చేయడం లేదని, తరుగు పేరుతో రైతులను దోచుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. వడ్ల కుప్పల వద్దనే రైతుల గుండెలు ఆగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి గుండె మాత్రం కరగట్లేదని, కనీస కనికరం చూపడం లేదని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ రాలేదన్నారు. జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరుగుతున్నాయని చెప్పడం వాస్తవాలకు విరుద్ధమని ఆరోపించారు. తాను ఏసీ గదిలో కూర్చొని మాట్లాడటం లేదని, రైతుల మధ్య నిలబడి మాట్లాడుతున్నానని, రైతుల బాధలు వింటున్నానన్నారు. కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యం మాయిశ్చర్ పరీక్షకు 10రోజులు, గన్నీ బ్యాగులకు వారం రోజులు, కాంటా పెట్టడానికి ఇంకో వారం పడుతోందని, మిల్లులకు వెళ్లిన తర్వాత కూడా లారీకి 4నుంచి 5బస్తాల వరకు కటింగ్ పెడుతున్నారని ఆరోపించారు. తరుగు పెడితే తోలు తీస్తా అన్న సీఎం ఇప్పుడు రైతుల బస్తాలకు 23కిలోల కోత పడుతుంటే ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో 75లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, కానీ ప్రస్తుత ప్రభుత్వం కొనుగోళ్లు నిర్వహించలేక అబద్ధాలు చెబుతుందని విమర్శించారు. అకాల వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ సమాచారంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు. చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో వర్షం పడితే వడ్ల కుప్పలు నీట మునిగే ప్రమాదం ఉందన్నారు. రైతుబంధు, యూరియా, రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. యూరియా అమ్మకాలపై నిషేధం విధించడం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే మార్కెట్లకు లారీలు, గన్నీ బ్యాగులు పంపించి యుద్ధ ప్రాతిపదికన కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పల్లె రవికుమార్, పాల్వాయి స్రవంతి, పిఏసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, నాయకులు గిర్కాటి నిరంజన్ గౌడ్, బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, ఢిల్లీ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను సాదా బైనామా దాన్యం కొనుగోలు

* **ప్రభుత్వ భూముల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలి రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంక రెడ్డి**




భువనగిరి, ప్రజాస్ఫూర్తి : గురువారం రోజున తన ఛాంబర్ లో మండల తహసీల్దార్ లతో భూ భారతి, రెవిన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధించిన అన్ని దరఖాస్తులను క్లియర్ చేయాలని అన్నారు. భూ భారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలన్నారు. ధాన్యం బస్తాలను లారీల ద్వారా సకాలంలో మిల్లులకు తరలించాలన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలనీ తెలిపారు.సాదా బైనమా దరఖాస్తులను పరిశీలించి, పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ ,రెవిన్యూ డివిజనల్ అధికారులు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి, మండల తహసీల్దార్ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంది

**: ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



రఘునాథపల్లి, ప్రజాస్ఫూర్తి : మండలం లోని నీడిగొండ గ్రామంలో 15లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను,నూతనంగా నిర్మించి న ఇందిరమ్మ ఇల్లు మరియు పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మె ల్యే కడియం శ్రీహరి ప్రారంభించా రు. అనంతరం మండల కేంద్రం లోని రైతు వేదికలో మండలానికి సంబందించిన 56 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 56లక్షల 06వేల 496రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు, మహిళా సంక్షేమాలకు పెద్ద పీట వేస్తుంద న్నారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించా లనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు లేకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే వారు అని అన్నారు. ఈ విషయా న్నీ రైతులు అర్థం చేసుకొని ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. రైతులు పండించిన పంటను చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. కొంత మంది అధికారం కోల్పోయామనే అక్కసుతో, అధికారంలోకి రావాలనే ఆంక్షతో చౌకబారు విమర్శలు, సభ్యత సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. వాళ్ళు అధికారం లో ఉన్నానాడు విపరీతమైన అవినీతి, అక్రమాలకు పాల్పడి, ప్రజలు అవకాశం ఇచ్చినప్పుడు పని చేయకుండా ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఒక్క రూపాయి ఖర్చు లేకుండా అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే నా లక్ష్యం అని తెలిపారు. ప్రభుత్వ పథకాల కోసం ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వొద్దని ప్రజలకు సూచించారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. నేను ఎమ్మెల్యే గా ఉన్న న్ని రోజులు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో అవినీతికి ఆస్కారం ఉండదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల య సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, నీడిగొండ సర్పంచ్ వీరస్వామి, పిఏసీఎస్ చైర్మన్ నరసింహ రెడ్డి, తహసీల్దార్ ఎంపీడిఓ, హౌసింగ్ డీ.ఈ, వివిధ గ్రామాల సర్పంచులు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, సంబంధిత శాఖ అధికారులు, రైతులు, లబ్ధిదారులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.


# చాగల్ బస్ స్టాప్ నిర్మాణానికి భూమి పూజ



జనగామ / రఘునాథ్ పల్లి, ప్రజాస్ఫూర్తి : జిల్లా లోని రఘునాథ్ పల్లి మండలం,చాగల్ గ్రామంలో ప్రయాణికుల సౌకర్యా ర్థం ఏర్పాటు చేయనున్న బస్ స్టాప్ నిర్మాణ పనులకు జనగామ ఆర్టీసీ డిపో మేనేజర్ ఎస్.స్వాతి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ బస్ స్టాప్ నిర్మాణాన్ని త్వరి తగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకవస్తామ ని తెలిపారు. కౌన్సిలర్ పొన్న రాజేష్, మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి మాట్లాడుతూ గ్రామంలో బస్ స్టాప్ నిర్మాణానికి సహకరించిన ఆర్టీసీ అధికారుల కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది కుర్ర సురేందర్ గౌడ్, గ్రామ నాయ కులు చేపూరి ప్రభాకర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ జూనియర్ కాలేజీలో ఎంపికకు ఆన్లైన్ దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ విద్యార్థులకు కార్పోరేట్ కాలేజీ లలో అడ్మిషన్ కొరకు 20262027 సంవత్సరమునకు అత్యుత్తమ జూనియర్ కళాశాలల ఎంపిక కు ఆన్ లైన్ లో ధరఖాస్తుల కొరకు అహ్వానం,202627 సంవత్సరమునకు కార్పొరేట్ కళశాలల ప్రవేశ పథకములో భాగంగా ఉత్తమ కళాశాలలను ఎంపిక చేయడానికి, జిల్లాలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుచున్నదని జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి ఆధికారి శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటన లో తెలిపారు.ఎంపిక చేసిన కళాశాలలకు విద్యార్థులను (విద్యార్థుల ఆప్షన్ ప్రకారము) ప్రతి సంవత్సరము కేటయించబడునని ఇందుకుగాను కార్పొరేట్




కళాశాలల పథకములలోని విద్యార్థులను ఫీజు, బుక్స్, హాస్టల్ వసతి, భొజన వసతి గాను,ఇతర అవసరములకు ప్రతి విద్యార్థికి రూ. 35,000/ చొప్పున చెల్లింపబడునని అన్నారు. పాకెట్ మనీ గాను ప్రతి విద్యార్థికి రూ.3000/ చొప్పున చెల్లింపబడునని అన్నారు.ఎంసెట్ కోచింగ్ ఫ్రీగా ఇవ్వబడునని, ప్రవేశాలకు దరఖాస్తు చేయు కళాశాలలు ఈ క్రింది సౌకర్యాలు తప్పని సరిగా ఉండవలెనని, అన్ని ప్రాథమిక సౌకర్యాలతో కూడిన మంచి, సరిపడా నివాస వసతి. కళాశాల భవనం నిర్మాణపరంగా పటిష్టంగా ఉండాలి. అగ్నిమాపక భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. తరగతి గదులు, వసతి గృహం, హాస్టళ్లు, ఇండోర్, అవుట్ డోర్ కార్యకలాపాలు మొదలైన వాటికి తగినన్ని మౌలిక సదుపాయాలు. గత కొన్నేళ్లుగా కనీసం 50% మార్కులతో ఫస్ట్ క్లాస్ మరియు డిస్టింక్షన్లు సాధించి, 90% కంటే ఎక్కువ ఉత్తీర్ణతతో నిలకడైన అకడమిక్ ట్రాక్ రికార్డ్. ఐఐటి/జెఇఇ/ఎఐఇఇఇ/ఇఎఎమ్ సెట్ వంటి ప్రవేశ పరీక్షలలో నిలకడగా అధిక విజయ శాతం. అనుభవజ్ఞులైన అధ్యాపకులు, సుసజ్జితమైన ల్యాబ్ మరియు లైబ్రరీ. అధ్యాపకుల సివిలను కమిటీ పరిశీలిస్తుందన్నారు.గుర్తించిన కళాశాలలు ఒకే జిల్లాలో ఉండవలసిన అవసరం లేదని ఇంకా, ఈ పథకం కింద కళాశాల కొనసాగింపు అనేది విద్యార్థులు సాధించే ఫలితాలు, వారి నుండి వచ్చే ఫీడ్‌బ్యాక్‌పై కూడా ఆధారపడి ఉంటుందన్నారు. కళాశాలల దరఖాస్తులను (epass.telangana.gov.in) వెబ్ సైట్ నందు నమోదు (అప్లయ్) చేసుకొనుటకు ఈ నెల 11న చివరి తేది అని అధికారి పేర్కొన్నారు.

# డ్రోన్ల ప్రాముఖ్యత మొదలగు అంశాలపై రైతులకు అవగాహన

*** వ్యవసాయ అధికారి రామడుగు వాణి**



కూసుమంచి, ప్రజా స్ఫూర్తి : కూసుమంచి మండలంలోని కూసుమంచి రైతు వేదికలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా గురువారం నాడు రైతు వారోత్సవంలో నాలుగో రోజున విద్యుత్ శాఖ మరియు వ్యవసాయ శాఖ సంయుక్తంగా వ్యవసాయ క్షేత్రాలు సౌర విద్యుత్ కేంద్రాలు, వ్యవసాయ యాంత్రీకరణ, వ్యవసాయ రంగంలో డ్రోన్ల ప్రాముఖ్యత మొదలగు అంశాలపై రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ కూసుమంచిలి మరియు పాలేరు ఏఈలు ఖదీర్ ,తావుర్య పాల్గొని రైతులకు పీఎం కుసుం పథకం గురించి అవగాహన కల్పించారు. అనంతరం రైతులు పాటించవలసిన జాగ్రత్తలు, ఈ విధంగా విద్యుత్ ను ఆదా చేసుకోవాలి మొదలగు అంశాపై అవగాహన కల్పించారు. అనంతరం రైతు శిక్షణా కేంద్రం ఏవో అరుణకుమారి వ్యవసాయ రంగంలో డ్రోన్ల ప్రాముఖ్యత వ్యవసాయ యాంత్రికరణ గురించి రైతులకు వివరించారు. మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి రైతులకు వానాకాలం సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పంట అవశేషాలు తగలబెట్టడం వల్ల కలిగే అనర్థాలు, విత్తనాల కొనుగోలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పచ్చి రొట్ట ఎరువుల ప్రాముఖ్యత, ప్రాముఖ్యత పొందిన వరి రకాల సాగు , మొదలగు అంశాపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి గ్రామ సర్పంచ్ కొండ కృష్ణవేణి, నాయకన్ గూడెం గ్రామ సర్పంచ్ సైదమ్మ,రాజుపేట గ్రామ సర్పంచ్ మహేష్, తురకగూడెం గ్రామ సర్పంచ్ కృష్ణ, పోచారం గ్రామ సర్పంచ్ గురుమూర్తి, వ్యవసాయ విస్తరణ అధికారులు జానీ, రవీందర్,సాయిరాం, రవి, నవీన్, సౌమ్య, ప్రియాంక ,ఉద్యాన విస్తరణ అధికారి విజయలక్ష్మి , రైతులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై అక్రమ కేసును తొలగించండి

*** టీయూడబ్ల్యుజే (ఐజేయు) రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ**




మహబూబ్నగర్, ప్రజాస్ఫూర్తి : మహబూబ్ నగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నరేంద్ర చారీ (హెచ్ఎంటీవి) , కార్యదర్శి నరేందర్ గౌడ్ (ఆంధ్రజ్యోతి), ప్రజాజ్యోతి జర్నలిస్ట్ శ్యామిల్ సుందరచారీలపై పోలీసులు అక్రమంగా నమోదు చేసిన కేసును వెంటనే ఉపసంహరించు కోవాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ డిమాండ్ చేసారు. గురువారం యూనియన్ రాష్ట్ర నాయకులు కల్కూరి రాములు, కొంపల్లి శ్రీకాంత్ రెడ్డిలతో కలిసి మహబూబ్ నగర్ పర్యటించిన ఆయన, స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సోషల్ మీడియాలో తమకు వ్యతిరేకంగా పోస్ట్ పెట్టారనే అభియోగం మోపి, అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు జర్నలిస్టులపై కేసు నమోదు చేయించడం సహించరానిదన్నారు. ఈ విషయంలో జిల్లా ఎస్పి స్పందించి కేసును తొలగించాలని, లేనిపక్షంలో డీజిపికి ఫిర్యాదు చేయడంతో పాటు ఉద్యమ కార్యాచరణను చేపడతామని విరాహత్ హెచ్చరించారు. తెలంగాణ మీడియా అకాడమీ మరియు రాష్ట్ర అక్రెడిటేషన్ కమిటీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో అక్రెడిటేషన్ కార్డుల మంజూరీ ప్రక్రియ యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో అక్రెడిటేషన్ల కోసం సుమారు 4వేల దరఖాస్తులు రాగా, ఇప్పటివరకు దాదాపు 2,200 కార్డులను మంజూరీ చేయడం జరిగిందన్నారు. జిల్లా కమిటీల ఏర్పాటులో జరిగిన జాప్యం వల్ల, ఆయా జిల్లాల్లో కమిటీ సమావేశాలు జరగనందున కార్డుల మంజూరీలో జాప్యం జరుగుతుందని విలేకరులు అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సమాధానంగా చెప్పారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు అందేలా తమ యూనియన్ కృషి చేస్తుందని విరాహత్ స్పష్టం చేసారు. ఆయా జిల్లాల్లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కోసం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఇటీవల వినతి పత్రాన్ని అందించామని, రెండు నెలల్లో వాటి పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ రాములు, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, మహబూబ్ నగర్ అధ్యక్షులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్




ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం: స్థానిక ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎంల భద్రతా ఏర్పాట్లపై ప్రతి నెలా క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే గోడౌన్‌ను పరిశీలించినట్లు తెలిపారు. తనిఖీలో భాగంగా సీసీ కెమెరాల నియంత్రణ గదిని సందర్శించి, కెమెరాల పనితీరు, రికార్డింగ్ వ్యవస్థలను పరిశీలించారు. గోడౌన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు. అనుమతి లేని వ్యక్తులను గోడౌన్ పరిసరాల్లోకి అనుమతించరాదని భద్రతా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లను పరిశీలించి సంతకం చేశారు. ఈ తనిఖీలో కొత్తగూడెం ఆర్డిఓ మధు, ఎన్నికల సూపరింటెండెంట్ రంగప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్, సంబంధిత అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జలాశయాలలో చేపల పెంపకం యాజమాన్య పద్ధతులు పై శిక్షణా



పాలేరు, ప్రజా స్ఫూర్తి : మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, మత్స్య శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు వారి సహకారంతో, భారతీయ వ్యవసాయ మరియు పరిశోధన మండలి, న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో, తెలంగాణ షెడ్యూల్డ్ ట్రైబ్ మరియు షెడ్యూల్డ్ క్యాస్ట్ మత్స్యకారులకు జరుగుతున్న జలాశయాలలో చేపల పెంపకం మరియు యాజమాన్య పద్ధతులు అను అంశంపై మూడు రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం మొదటి రోజు విజయవంతంగా ప్రారంభమైంది .ఈ కార్యక్రమంలో ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, మహబూబాబాద్, నాగర్ కర్నూల్ , ఖమ్మం జిల్లాల నుంచి 25 మంది మత్స్య కారులు హాజరైనారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బానోతు నాగులు నాయక్ జిల్లా మత్స్యశాఖ అధికారి, తెలంగాణ ప్రభుత్వం సూర్యాపేట జిల్లా వారు మాట్లాడుతూ రోజు రోజుకు మంచినీటి చేపలకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ భారీగా పెరుగుతావుంది కావున మన రాష్ట్రంలో ఉన్న మంచినీటి వనరులలో మన తెలంగాణ మత్స్యకారులు శాస్త్రీయ పద్ధతిలో యాజమాన్య పద్ధతులను పాటించి తమ చేపలు దిగుబడిని రెట్టింపు చేయాలని కోరారు.డాక్టర్ ఎం శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా తెలంగాణలోని దాదాపు 4,000 మందికి పైగా మత్స్య రైతులకు మా పరిశోధన స్థానం ద్వారా శిక్షణ ఇచ్చాము ఇప్పుడు జరుగుతున్న జలాశయాలను చేపల పెంపకం, యాజమాన్య పద్ధతులు అను అంశాన్ని తెలంగాణ మత్స్యకారులు సద్వినియోగపరుచుకుని తెలంగాణ రాష్ట్రంలో చేపల ఉత్పత్తిని మరింత పెంచగలరని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాను. బి. రవీందర్ మత్స్య శాస్త్రవేత్త పాలేరు వారు మాట్లాడుతూ మత్స్య రంగంలో తెలంగాణ రాష్ట్ర మరియు మన దేశ ప్రస్తుత స్థితిగతుల గురించి , నీటి వనరుల గురించి అదేవిధంగా భవిష్యత్ కార్యాచరణ గురించి మత్స్యకారులకు సంక్షిప్తంగా వివరించారు. పి. శాంతన్న మత్స్య శాస్త్రవేత్త మాట్లాడుతూ జలాశయాలలో చేప పిల్లలను విడుదల చేయాలంటే వాటికి సమాన పరిమాణం, ఒకే రంగు, ఒకే సైజు, చురుకైన మరియు వ్యాధులు లేకుండా ఉండాలని తెలిపారు. అదేవిధంగా రవాణాలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మత్స్యకారులకు క్లుప్తంగా వివరించారు. కుమారి బి.దివ్య యంగ్ ప్రొఫెషనల్ గారు మాట్లాడుతూ జలాశయాలలో పెంచదగిన చేప జాతుల గురించి తెలుపుతూ రోహు, బొచ్చె, బంగారు తీగ, ఫంగాస్ చేపలు, పులస లాంటి చేప జాతులను ఎంపిక చేసుకోవచ్చని తెలిపారు.డాక్టర్ కే. అరుణ్ యంగ్ ప్రొఫెషనల్ గారు మాట్లాడుతూ జలాశయాలలో ఉండే వివిధ రకాల నీటి కలుపు మొక్కల నిర్మూలన గురించి తెలంగాణ మత్స్యకారులకు క్లుప్తంగా వివరించారు.

# నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

*** సూర్యాపేట పట్టణ సన్నాహక సమావేశంలో సంకినేని వెంకటేశ్వరరావు పిలుపు**




ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: మే నెల 10వ తేదీన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటనలో భాగంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రధాని పర్యటన సందర్భంగా బహిరంగ సభకు జన సమీకరణపై చర్చించేందుకు గురువారం నాడు సూర్యాపేట పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పట్టణ సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సంకినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. 10వ తేదీ పర్యటనలో భాగంగా రాష్ట్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని, ఇది రాష్ట్ర ప్రగతికి ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే బహిరంగ సభ గతంలో ఎన్నడూ లేని విధంగా విజయవంతం కావాలని, ఇందుకోసం ప్రతి కార్యకర్త చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. సూర్యాపేట పట్టణం మరియు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బిజెపి శ్రేణులు, మోడీ అభిమానులు పెద్ద ఎత్తున ఈ సభకు తరలిరావాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, ప్రధాని చేస్తున్న అభివృద్ధి పనులను వివరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి అబిద్, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లమల్ల నరసింహ, జిల్లా నాయకులు పోలగాని ధనంజయ గౌడ్, నిమ్మల లవన్, మండల పార్టీ అధ్యక్షులు సంధ్యాల సైదులు, తాళ్లపల్లి మధు, మాధవరపు అనిల్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పేర్వాల లక్ష్మణరావు మరియు పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# అన్నదాతల సంక్షేమమే ధ్యేయం

*** వెల్జర్ల రైతు వేదికలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**




ప్రజాస్ఫూర్తి , షాద్నగర్ : తెలంగాణ రాష్ట్రంలోని అన్నదాత సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, రైతు రాజ్యమే లక్ష్యంగా సౌర శక్తితో సాగుకు నూతనోత్సాహం తీసుకోస్తున్నామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం ఫరూక్ నగర్ మండలం వెల్జర్ల గ్రామ రైతు వేదికలో నిర్వహించిన వ్యవసాయ క్షేత్రాలు సౌర విద్యుత్ అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులను రైతులు గమనించాలని, సాగును లాభసాటిగా మార్చుకోవడానికి సౌర విద్యుత్ వంటి ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. సోలార్ పంపు సెట్లు, ఇతర సౌర పరికరాల వినియోగం వల్ల విద్యుత్ ఖర్చు తగ్గడమే కాకుండా, పగటి పూట సాఫీగా సాగు నీరు అందుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం రైతులకు అండగా ఉంటూ ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని, సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తోందని స్పష్టం చేశారు. అధునాతన వ్యవసాయ పద్ధతులు, యాంత్రీకరణ ద్వారా రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించాలని ఆయన ఆకాంక్షించారు. రైతు వేదికల ద్వారా అధికారుల సూచనలు పాటిస్తూ పంటలను సాగు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ డీఈ శ్యామ్ సుందర్ రెడ్డి, వ్యవసాయ ఏడీఏ రమాదేవి, వ్యవసాయ అధికారి నిశంత్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, వెల్ జర్ల గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్ , కొండన్నగూడ గ్రామ సర్పంచ్ అనురాధ , రాయికల్ గ్రామ సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్, మెల్లగుడ గ్రామ సర్పంచ్ మంగ రవి నాయక్, వెంకన్న గూడ గ్రామ సర్పంచ్ శకుంతల ఆనంద్ , బుచ్చి గూడ గ్రామ సర్పంచ్ మల్లేష్ గౌడ్, లింగారెడ్డి గూడ గ్రామ సర్పంచ్ ఎంసి రాజు, దుసకల్ గ్రామ సర్పంచ్ జ్యోతిర్మయి అంజి, రాస్ మల్లగుడ సర్పంచ్ శివ రాములు, ఉప సర్పంచ్ లు లింగారెడ్డి గూడ అశోక్ ,దొడల వెంకటేష్ యాదవ్ , నర్సింహులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేష్ గౌడ్, వెంకట్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి యాదయ్య,కాంగ్రెస్ పార్టీ నేతలు జాంగారి జంగయ్య, జాంగారి రవి, కటి కెల తిరుపతి యాదవ్, అనిమి గణేష్ గౌడ్, కావాలి కెవిఎం, దాస్య నాయక్ , సక్రు నాయక్,తుప్పరి శేఖర్, దేవగిరి కృష్ణ, ఈరమోనీ రాజు,మట్ట వెంకటేష్ ,కావాలి బాల నర్సింహులు , మందడి ముఖుంద గౌడ్, రఘు నాయక్ ,దొడ్డి రామదాసు, దొడ్డి రవీందర్,తుప్పారి రమేష్, తుప్పారి వెంకటయ్య, ఎర్ర పెంటయ్య, మహిపాల్ రెడ్డి, దోడల శ్రీనివాస్ యాదవ్, వట్టెల మహేష్ యాదవ్, శివ రాజు పల్లటి ప్రవీణ్, వెంకటేష్ యాదయ్య,దొడల రఘుపతి యాదవ్, చంద్ర శేఖర్,బాల కిష్టయ్య, ఇప్పలపల్లి దర్శన్, మహిపాల్ రెడ్డి, అంజయ్య, కుమ్మరి శ్రీను, ఏఈ వినోద, లైన్ మెన్ శ్రీను, ఏఈవోస్ గోవర్ధన్, వెల్ జర్ల గ్రామ వార్డు సభ్యులు వెంకటయ్య నాయక్, కావాలి లక్ష్మయ్య, దొడ్డి లక్ష్మి రవీందర్, వట్టెల ప్రవలిక మహేష్ యాదవ్, టీ.రమేష్, చందర్ నాయక్ , దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# విపత్తుల నిర్వహణపై ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలి


**: జిల్లా కలెక్టర్ అంకిత్**




ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: జిల్లాల్లో వరదలు, అటవీ అగ్నిప్రమాదాలు లేదా ఇతర విపత్తులు సంభవించిన సమయంలో అధికార యంత్రాంగం వేగంగా, సమన్వయంతో స్పందించేందుకు ముందస్తు సిద్ధత ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ఈ నెల 18న రాష్ట్ర వ్యాప్తంగా విపత్తుల నిర్వహణకు సంబంధించిన మాక్ ఎక్సర్సైజ్‌లు నిర్వహించనున్నట్లు వెల్లడిస్తూ, అందుకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే సమీక్షించాలని సూచించారు. గురువారం జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ (ఎన్‌డిఎంఎ) ఆధ్వర్యంలో వరదలు, అటవీ ప్రమాదాల నియంత్రణపై జిల్లా కలెక్టర్లు, జిల్లా స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్‌తో కలిసి ఐడీఓసీ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్‌డిఎంఎ లీడ్ కన్సల్టెంట్ మేజర్ జనరల్ సుధీర్ బహల్ మాట్లాడుతూ ఇటీవల వాతావరణ మార్పుల ప్రభావంతో తక్కువ సమయంలోనే భారీ వర్షాలు కురిసి ఆకస్మిక వరదలు సంభవిస్తున్నాయని, అగ్నిప్రమాదాల వల్ల అటవీ ప్రాంతాలు నష్టపోతున్నాయని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ సహాయం, పునరావాసం, పునరుద్ధరణ చర్యలు అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే అటవీ ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాల సమయంలో పాటించాల్సిన ప్రామాణిక విధానాలపై (ఎస్‌ఓపీ) స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించుకోవాలని పేర్కొన్నారు. ప్రతి శాఖలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ వ్యవస్థను ఏర్పాటు చేసి, ప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా చర్యలు తప్పనిసరిగా అమలు చేయాలని తెలిపారు. సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులతో మాట్లాడుతూ, గోదావరి పరివాహక ప్రాంతంలో వరదలు సంభవించినప్పుడు జిల్లాలో చేపడుతున్న ముందస్తు, తక్షణ చర్యలను వివరించారు. వరదల అంచనా విధానం, ముందస్తు హెచ్చరికల జారీ, కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు, పునరావాస కేంద్రాల నిర్వహణ, లోతట్టు ప్రాంతాల్లో శాశ్వత పరిష్కార చర్యలపై సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ సూచనలు, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని వరదలు, అటవీ ప్రమాదాల సమయంలో అధికార యంత్రాంగం సమన్వయంతో స్పందించేలా సమగ్ర మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, సీపీఓ సంజీవరావు, మిషన్ భగీరథ అధికారి తిరుమలేష్, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, ఆర్ అండ్ బి శాఖ ఈఈ నాగేశ్వరరావు, డి సెక్షన్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

*** సర్పంచ్ కుంభం వెంకట స్వామిరెడ్డి**



వలిగొండ, ప్రజాస్ఫూర్తి : ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కుంభం వెంకట స్వామిరెడ్డి అన్నారు. పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ఖాజా ఆహ్వానం మేరకు, స్థానిక సర్పంచ్ కుంభం వెంకట స్వామిరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కత్తిరించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మనోహర్ , డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ యశోద (చౌటుప్పల్), డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సుమన్ కళ్యాణ్ (భువనగిరి) పాల్గొన్నారు. శిబిరంలో పలువురు నిపుణులైన వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ కిరణ్ (ఎముకల నిపుణులు): 37 మందికి పరీక్షలు చేశారు.డాక్టర్ అర్షద్ (జనరల్ మెడిసిన్): 46 మందిని పరీక్షించారు.డాక్టర్ స్వప్న (కంటి వైద్యులు): 49 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు.అవసరమైన వారికి కళ్లద్దాల పంపిణీ చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. అలాగే మరికొంతమందికి ఎక్స్‌రే , రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు.అనంతరం డాక్టర్ మనోహర్ ఆధ్వర్యంలో వలిగొండ మండలంలోని వర్కట్ పల్లి, వేములకొండ, వెలువర్తి గ్రామాలకు చెందిన హెల్త్ సూపర్ వైజర్లు, ఎంఎల్హెచ్పీ లు, ఏఎన్ఎంలు పీహెచ్సీ సిబ్బందికి ఎన్క్యూఎఎస్ అంశంపై డాక్టర్ జ్యోతి , డాక్టర్ భాను మధవి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.

# ప్రముఖ కవి వాకిటి రామ్ రెడ్డి కి ప్రజాకళా పురస్కారం




జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ డివిజన్ ప్రాంతానికి చెందిన ప్రముఖ కవి, మానస టూల్ టెక్ అధినేత వాకిటి రామిరెడ్డి కి అరుదైన పురస్కారం లభించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాకళ 99 రోజుల సాంస్కృతిక కళారూపాల ప్రదర్శనలో భాగంగా నగరం లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో పాల్కుర్కి సోమన్న మూల ప్రాంగణంలో కవయిత్రి రమాదేవి కులకర్ణి అధ్వర్యంలో నిర్వహించిన కవి సమ్మేళనంలో వాకిటి రామ్ రెడ్డి కి "ప్రజాకళా" పురస్కారంతో ఘనంగా సన్మానించారు.'కళ కలకాలం ఉండాలని'తాను రచించిన పాట పాడి వినిపించి ఎంతోమందిని అయన మంత్రముగ్ధులను చేశారు.ఈ వేడుకలకు యువజనాభ్యుదయ పర్యాటక, పర్యాటక,సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్.ఏనుగు నరసింహ్మా రెడ్డి లు పాల్గొని వాకిటి రామ్ రెడ్డి ని అభినందిస్తూ శాలువాతో సన్మానించి నగదు పురస్కారం తో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్.ఏనుగు నరసింహ్మా రెడ్డి మాట్లాడుతూ వాకిటి రామ్ రెడ్డి అద్భుతమైన పాటలు రచిస్తూ తన గాత్రంతో ఎంతో మందిని ఆకట్టుకునే గొప్ప కవి,గాయకుడని కొనియాడుతూ ప్రత్యేకంగా అభినందించారు. ముున్ముందు మరిన్ని రచనలు చేయాలని కొనియాడారు. అనంతరం కవి వాకిటి రామ్ రెడ్డి మాట్లాడుతూ సాహిత్యంతో ఏనుగు నరసింహ్మా రెడ్డి రచించిన తెలంగాణ రుబాయిలు,మట్టిపాట తనకు ఎంతో స్ఫూర్తి నింపాయని అయన కవిత్వం తనకు నిత్య నూతనమని అయన చేతుల మీదుగా అరుదైన పురస్కారం అందుకోవటం గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సాంస్కృతిక శాఖ ప్రిన్సిపల్,సిబ్బంది,హేమలత రెడ్డి, శాంతారెడ్డి, వనజ, సారథి కళాకారులు పల్లె శంకర్, సంధ్య, 33 మంది కవులు, కళాకారులు,సాహితీప్రియులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్ ఆఫ్ లివింగ్ 45వ వార్షికోత్సవాలు.. ధ్యాన్ మందిర్‌ను ప్రారంభించనున్న ప్రధాని

'ది ఆర్ట్ ఆఫ్ లివింగ్' 45వ వార్షికోత్సవం, గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ 70వ జన్మదిన వేడుకల సందర్భంగా భారత ప్రధాని నరేంద్రమోదీ ప్రసంగించనున్నారు. మే 10న బెంగళూరులోని ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఇంటర్నేషనల్ సెంటర్ ఈ వేడుకలకు వేదిక కానుంది. నాయకులు, ఉన్నతాధికారులు, రైతులు, ఇంజినీర్లు, గృహిణులు, సీఈఓలు, విద్యార్థులు, వృద్ధులు, వేలాది అంతర్జాతీయ ప్రతినిధులను ఒకే వేదికపైకి తీసురానున్నారు. ఈ సందర్భంగా కొత్తగా నిర్మించిన ధ్యాన్ మందిర్‌ను ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు.

# ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లకు అనుమతులు తప్పనిసరి

* **నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : జిల్లా కలెక్టర్ అంకిత్**

ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్‌కు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ఆసుపత్రులు, ల్యాబ్‌లపై కఠిన చర్యలు తీసుకుని అవసరమైతే సీజ్ చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. అనుమతులు లేకుండా, నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్న డయాగ్నోస్టిక్ సెంటర్లు, స్కానింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. ప్రీ కాన్సెప్షన్ అండ్ ప్రీ నేటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్ చట్టం, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ అమలుపై గురువారం జిల్లాస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లు, స్కానింగ్ కేంద్రాలు, ల్యాబ్‌ల నిర్వహణ, అనుమతులు, నిబంధనల అమలుపై సమావేశంలో సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. వైద్యశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లలో ఉన్న లోపాలను గుర్తించి వారికి తగిన సూచనలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలు, నిబంధనలు పాటించని సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే సీజ్ చేయాలని స్పష్టం చేశారు. డయాగ్నోస్టిక్ సెంటర్లలో పరీక్షల ధరల పట్టిక తప్పనిసరిగా ప్రదర్శించాలని, ప్రజల నుంచి అధిక ధరలు వసూలు చేయకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అలాగే ప్రతి సంస్థలో రిజిస్ట్రేషన్ పత్రాలు, అనుమతులు, అర్హత కలిగిన సిబ్బంది వివరాలు అందుబాటులో ఉండాలని తెలిపారు. అర్హతలు లేకుండా వైద్యం నిర్వహిస్తున్న ఆర్ఎంపీ వైద్యులపై కూడా ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. అర్హతలకు మించి వైద్య సేవలు




అందిస్తున్నట్లు గుర్తించినట్లయితే సంబంధిత ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను వెంటనే సీజ్ చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ వైద్య సేవలను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో భాగంగా రెన్యువల్ కోసం వచ్చిన 46 దరఖాస్తులను కమిటీ పరిశీలించింది. వైద్యశాఖ అధికారులు చెక్ లిస్ట్ ఆధారంగా అన్ని ఆసుపత్రులు, ల్యాబ్‌లు, డయాగ్నస్టిక్ సెంటర్లు ప్రభుత్వ నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్, పాల్వంచ డిఎస్‌పి సతీష్ కుమార్, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాసరావు, ఎన్జీవో ప్రోగ్రామ్ ఆఫీసర్ సంజీవరావు, డాక్టర్ రాందాస్, డాక్టర్ హరీష్, డిప్యూటీ డీఎంహెచ్‌వో నాగలక్ష్మి, బేబీ హెల్త్ ఎడ్యుకేటర్, జూనియర్ అసిస్టెంట్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# దామోదరం సంజీవయ్య జీవితం స్ఫూర్తిధాయకం

* **జిల్లా కాంగ్రెస్ కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్**
* **ఘనంగా దామోదరం సంజీవయ్య వర్ధంతి**

ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య వర్ధంతి వేడుకలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నిజాయితీకి, నిరాడంబరత్వానికి, విలువలకు మారుపేరైన దామోదరం సంజీవయ్య అందరికి ఆదర్శప్రాయులని జిల్లా కాంగ్రెస్ కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు యం.డి. అంజద్ అలి పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా



నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఅత్యున్నత వ్యక్తిత్వం, ఉన్నత విలువలకు మారుపేరైన దామోదరం సంజీవయ్య అందరికీ ఆదర్శప్రాయులని ఆమె కొనియాడారు. రాష్ట్రప్రప్రధమ దళిత ముఖ్యమంత్రి సంజీవయ్య జాతికి చేసిన సేవలను కొనియాడారు. ల్యాండ్ సీలింగ్ ను పటిష్టంగా అమలు చేశారని, వృద్ధులకు పెన్షన్ లు ఇవ్వడం మొదలుపెట్టారని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని నిరోధక శాఖను ఏర్పాటు చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎలిమినేటి అభినయ్, బైరు వెంకన్న, మున్సిపల్ కౌన్సిలర్స్ నాగుల వాసు, గుణగంటి హేమ సతీష్, వల్దాసు లక్ష్మి శ్రీనివాస్, కోడి శిరీష శివ, షేక్ జహీర్, కుంభం రాజేందర్, తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, ఆలేటి మాణిక్యం, బొడ్డు సాయి, పిడమర్తి నాగరాజు, గాజుల రాంబాయమ్మ,గడ్డం వెంకన్న, మన్సూర్(ఆర్ట్స్), జమండ్ల సత్యనారాయణ, మద్దెబోయిన శ్రీనివాస్, జావేద్, సాజిద్(నీడ్స్), మిద్దె రమేష్, వాజిద్ మియా, పిడమర్తి ఉపేందర్, యలగబోయిన మధు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నియంత్రణ ప్రభుత్వం ప్రాధాన్యత అంశం

**: డీజీపీ సీవీ ఆనంద్**



హైదరాబాద్: డ్రగ్స్ నియంత్రణను ప్రభుత్వం ప్రాధాన్యత అంశంగా తీసుకుందని డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. "డ్రగ్స్ మహమ్మారి వల్ల ఎన్నో కుటుంబాలు బాధపడుతున్నాయి. డ్రగ్స్ నివారణకు ఈగల్ ఫోర్స్ చాలా కృషి చేస్తోంది. మన ఈగల్ ఫోర్స్ ఇతర రాష్ట్రాలు, దేశాల్లో కూడా ఆపరేషన్స్ నిర్వహించింది. డ్రగ్స్ సరఫరాకు చెందిన ఎన్నో లింకులను ఛేదించింది. సిబ్బంది కొరత ఉన్నప్పటికీ నార్కోటిక్స్ విభాగం మంచి పనితీరు కనబరిచింది. డ్రగ్స్ కట్టడిలో జిల్లాల పోలీసు యంత్రాంగం కూడా దృష్టి సారించాలి. కాలేజీ యాజమాన్యాల బాధ్యత కూడా పెరగాలి" అని డీజీపీ తెలిపారు.

# దాడులు చేయాల్సిన అవసరం మాకు లేదు : బండి సంజయ్



కరీంనగర్: కరీంనగర్‌లో భారత రాష్ట్ర సమితి కార్యాలయంపై జరిగిన దాడి ఘటనపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. భౌతికదాడులు చేయడం భాజపా సంప్రదాయం కాదని తెలిపారు. ఆ సంప్రదాయాన్ని ప్రారంభించింది గత కేసీఆర్ ప్రభుత్వమే అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సరికాదన్నారు. కార్యకర్తల సహనానికి హద్దు ఉంటుందని చెప్పారు. ఘటన జరిగినప్పుడు సిరిసిల్లలోని ఓ కార్యక్రమంలో తాను ఉన్నట్లు పేర్కొన్నారు. గతంలో భాజపా, ఏబీవీపీ నేతలపై బీఆర్ఎస్ నేతలు దాడులు చేశారని ఆరోపించారు. ప్రతీకార దాడులు చేయాల్సిన అవసరం తమకు లేదన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి దుర్మార్గమైన చర్య: కేటీఆర్

హైదరాబాద్: ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డితో పాటు కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ అనుచరుల దాడి హేయమైనదని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఖండించారు. దాడి జరిగిన వెంటనే కౌశిక్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడినట్టు 'ఎక్స్'లో పేర్కొన్నారు. పట్టపగలు గూండాల మాదిరిగా క్యాంపు కార్యాలయంలోకి ప్రవేశించి వాహనాలు, ఆఫీసు ధ్వంసం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. కళ్ల ముందే ఇంత అరాచకం సృష్టిస్తున్నా పోలీసులు ప్రేక్షకపాత్ర వహిస్తూ చోద్యం చూడటం సిగ్గుచేటని ఆక్షేపించారు. సీఎం రేవంత్‌రెడ్డికి బీ టీమ్‌గా మారిన బండి సంజయ్.. బీఆర్ఎస్ నేతలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే ఇలాంటి చర్యలకు ఉసిగొల్పుతున్నారని కేటీఆర్ విమర్శించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉండి తన అనుచరులతో శాంతి భద్రతలను దెబ్బతీసేలా వ్యవహరించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని మండిపడ్డారు.

* **రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా? లేనట్లా?: హరీశ్‌రావు**

భాజపా శ్రేణుల దాడిని మాజీ మంత్రి హరీశ్‌రావు ఖండించారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధుల క్యాంపు కార్యాలయాలపైనే ముప్పేట దాడులు జరుగుతుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా? లేనట్లా? అని ప్రశ్నించారు. ఏకంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే ఇలాంటి పరిస్థితులు నెలకొనడం అత్యంత దురదృష్టకరమని ఆక్షేపించారు. దాడులకు పాల్పడిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకుని, రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడాలని రాష్ట్ర



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు ఆపకపోతే.. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుందని హరీశ్ రావు హెచ్చరించారు.


# మహిళా సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్

హైదరాబాద్: మహిళా స్వయం సహాయక బృందాల (SHG)కు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. మహిళా సంఘాలకు ఇస్తున్న వడ్డీలేని రుణాలను రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచుతున్నట్టు మంత్రి సీతక్క (Seethakka) తెలిపారు. స్వయం సహాయక బృందాలు తీసుకునే రూ.10లక్షల బ్యాంకు రుణాలపై వడ్డీ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు. మహిళా స్వయం సహాయక బృందాలకు ఇచ్చే బ్యాంకు వార్షిక రుణ ప్రణాళికను ఇవాళ ప్రజాభవన్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్పెషల్ సీఎస్ దాన కిషోర్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, బ్యాంకర్లు, స్త్రీ నిధి డిప్యూటీ ఎండీ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఎస్‌హెచ్‌జీ సభ్యులకు రూ.25,228.89 కోట్ల బ్యాంకు రుణాలు ఇచ్చినట్లు మంత్రి సీతక్క తెలిపారు. మహిళా సంఘాల రుణాల వడ్డీల కోసం రూ.2,500 కోట్లు వ్యయం చేస్తామని వెల్లడించారు. మహిళా ఉన్నతితెలంగాణ ప్రగతి అన్న నినాదంతో ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు. మహిళలు పేదరికం నుంచి బయట పడినప్పుడే అభివృద్ధి పరిపూర్ణం అవుతుందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసే సంకల్పంతో ప్రభుత్వం పని చేస్తోందని ఆమె స్పష్టం చేశారు.



# హైదరాబాద్ వందేళ్ల భవిష్యత్తు కోసం హైడ్రా: రంగనాథ్

నల్గొండ: మిర్యాలగూడ : హైదరాబాద్ వందేళ్ల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని హైడ్రా పని చేస్తోందని.. ప్రభుత్వం ఆదేశిస్తే మిగిలిన జిల్లాల్లోనూ అమలు చేస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చీఫ్ పబ్లిక్ రిలేషన్ అధికారి మధుసూదన్ సంతాప కార్యక్రమంలో పాల్గొనేందుకు గురువారం మిర్యాలగూడకు వచ్చిన ఆయన ఎన్నెస్పీ క్యాంపు అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడారు. హైడ్రా ద్వారా రూ.85 వేల కోట్ల విలువైన 2,100 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నామని, దీంతో ప్రభుత్వానికి లాభం చేకూరిందన్నారు. హైడ్రాకు



ఇప్పటి వరకు 30 వేల ఫిర్యాదులు వచ్చాయని, అధిక సంఖ్యలో కేసులు పెండింగ్‌లో ఉన్నందున నాలుగు వారాల పాటు ప్రజావాణికి విరామం ఇచ్చినట్లు చెప్పారు. ప్రస్తుతం ఉన్న 169 మంది అధికారుల బృందంతో సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కొందరు మేధావులు, ప్రజలు హైడ్రాను జిల్లాలకు విస్తరించాలని విజ్ఞప్తి చేస్తున్నారని, దీనిపై ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకోవాల్సి ఉందని తెలిపారు. దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ ప్రభుత్వం హైడ్రా పాలసీని అమలు చేసిందని, దీని వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. నోటీసులు ఇవ్వకుండా కూల్చివేస్తున్నారని కొందరు భూ యజమానులు హైకోర్టును ఆశ్రయిస్తున్నారని.. అయితే నిబంధనల ప్రకారమే కూల్చివేతలు చేపడుతున్నట్లు వివరించారు. రాజకీయాలకు అతీతంగా హైడ్రా పనిచేస్తుందని, ఎంఐఎం, కాంగ్రెస్, ప్రతిపక్షాలకు సంబంధించిన అక్రమ కట్టడాలను సైతం కూల్చివేశామన్నారు. స్వాధీనం చేసుకున్న భూములకు 'హైడ్రా రక్ష' పేరుతో హద్దులు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

# బీఆర్ఎస్ పదేళ్లలో చేయలేని పనులను రెండేళ్లలో చేసి చూపించాం: మంత్రి తుమ్మల


హనుమకొండ: బీఆర్ఎస్ పదేళ్లలో చేయలేని పనులను సీఎం రేవంత్‌రెడ్డి రెండేళ్లలోనే చేశారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మొదటి ఏడాదిలోనే రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల చొప్పున రుణమాఫీ చేశారని చెప్పారు. హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి రైతు మేళాలో తుమ్మల పాల్గొని, మాట్లాడారు. "రైతుల ఖాతాల్లో కాంగ్రెస్ సర్కార్ రూ.21 వేల కోట్లను జమ చేసింది. రూ.లక్ష రుణమాఫీని కేసీఆర్ పదేళ్లలో ఏనాడూ పూర్తి చేయలేదు. రుణమాఫీకి బీఆర్ఎస్ ఐదేళ్ల సమయం తీసుకోవడంతో.. వాళ్లిచ్చింది వడ్డీలకు కూడా సరిపోలేదు. ఒక్క రైతుబంధు ఇచ్చి.. మిగతా పథకాలన్నింటినీ నిలిపివేశారు. బీఆర్ఎస్ అహంకార వైఖరిని ప్రజలు ఇంకా మర్చిపోలేదు. మళ్లీ ఆ పార్టీకి అధికారం ఇచ్చేందుకు రైతులు సిద్ధంగా లేరు. ఇవాళ రైతులకు అప్పులు తక్కువున్న రాష్ట్రాల్లో తెలంగాణ ముందుంది" అని తుమ్మల తెలిపారు.



## ఇతర వాహనాలకు ఇబ్బంది లేకుండా

# సాధారణ ట్రాఫిక్‌లో రేవంత్ కాన్వాయ్ ప్రయాణం..

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాన్వాయ్ శంషాబాద్ విమానాశ్రయం నుంచి జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసం వరకు సాధారణ ట్రాఫిక్‌లోనే ప్రయాణించింది. ఆయన కాన్వాయ్ కోసం ఎక్కడా ట్రాఫిక్‌ను నిలిపివేయలేదు. తన కాన్వాయ్ కోసం సామాన్యులను ఇబ్బంది పెట్టవద్దని, వాహనాలను ఆపవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డీజీపీకి ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో గురువారం ఆయన కాన్వాయ్ సాధారణ ట్రాఫిక్‌లో ప్రయాణించింది. విమానాశ్రయం నుంచి తన నివాసం వరకు సాధారణ ట్రాఫిక్‌లోనే వెళ్లడం గమనార్హం. ట్రాఫిక్‌ను పూర్తిగా నిలిపివేయడానికి బదులు ఒక లైన్‌లో వాహనాలను అనుమతించాలని ముఖ్యమంత్రి సూచించిన నేపథ్యంలో, పోలీసు అధికారులు ఈరోజు దానిని పాటించారు. ట్రాఫిక్‌ను పూర్తిగా నిలిపివేయకుండా పోలీసులు వాహనాలను ఒకే లైన్‌లో కదలడానికి అనుమతించారు.





హెయిర్ ఫాల్ అనేది చాలా మంది ఎదుర్కొంటున్న సమస్య. ఆహారంలో లోపం, హార్మోనల్ మార్పులు, ఒత్తిడి, జీవనశైలి సమస్యలు, జెనెటిక్ కారకాలతో జుట్టు రాలిపోతుంటుంది. ఈ సమస్యను తగ్గించడానికి హోమియోపతిలో మంచి చికిత్సలు ఉన్నాయని వైద్యనిపుణులు వెల్లడిస్తున్నారు.

# జుట్టు రాలుతోందా... ఇలా చేస్తే ప్రయోజనం

జుట్టు రాలు సమస్యకు అందించే చికిత్సలో హోమియోపతి వైద్య విధానం ఒక వరం అని రుజువు అయ్యింది. హోమియోపతి మందులు సహజంగా రసాయనాలు,స్టెరాయిడ్లు లేకుండా తయారు చేస్తారు. హోమియోపతి వైద్యంలో జుట్టు రాలడానికి గల మూల కారణాన్ని గుర్తించి అందుకు తగిన పరిష్కారాన్ని అందిస్తారు. జుట్టు రాలడానికి గల కారణాన్ని బట్టి హెయిర్ కేర్ తీసుకుంటారు.

ఇప్పటికే ఉన్న లక్షణాలపై దృష్టి పెట్టడమే కాకుండా, రోగులకు సంబంధించిన పలు అంశాలను బట్టి జుట్టు రాలిపోవడానికి కారణాలు, వైద్య చరిత్రను విశ్లేషించి, మానసిక,శారీరక స్థితిని దృష్టిలో ఉంచుకుని వైద్యులు హోమియోపతి మందులను సూచిస్తారు.

ఈ మందులు జుట్టు మూలాలకు పోషణను అందిస్తాయి. అప్పుడు సమస్యకు సరైన పరిష్కారం అంది జుట్టు పెరుగుతుంది. హెయిర్ ఫాల్ అనేది కొందరిలో వయస్సు పరిమితి లేదు. కాగా హోమోయోపతిలో చాలా వరకు జుట్టు రాలడం సమస్యలు తగ్గినట్లు చాలా మంది చెబుతున్నారు. ముఖ్యంగా వారు చెప్పే సూచనలను పాటించడం చేస్తే జుట్టు రాలడం తగ్గి చాలా వరకు ఊడిపోకుండా ఉంటుంది.




## మధుమేహం అదుపులో ఉంచాలంటే రెండు చిట్కాలు

**మధుమేహం అదుపులో ఉండాలంటే జీవనశైలిలో మార్పులు తప్పనిసరిగా అవసరం. సరిగ్గా నియంత్రిస్తే దీనికి సంబంధించిన సమస్యల నుంచి సులువుగా బయట పడొచ్చు. ఆహారపు అలవాట్లు, జీవన శైలి మార్పులు చేసుకుంటే ఈజీగా రో వ్యాధిగ్రస్తులందరూ రాత్రిపూట పాటించాల్సిన కొన్ని ముఖ్యమైన చిట్కాలున్నాయి. మీ బ్లడ్ షుగర్ నియంత్రణలో ఉంచేలా కొన్ని పనులు చేయాలి.**

### శారీరక శ్రమ..

రాత్రి భోజనం చేసిన తర్వాత మంచం మీద పడుకోవడం మీ అలవాట్లలో ఒకటి అయితే, ఇది మీ ఉదయం పూట రక్తంలో చక్కెర స్థాయిని పెంచుతుంది. కాబట్టి తిన్న తర్వాత కనీసం అరగంట లేదా ఒక గంట పాటు ఏదైనా శారీరక శ్రమ చేయడం చాలా ముఖ్యం. ముఖ్యంగా ఒక అరగంట పాటు నడిస్తే ఆరోగ్యానికి చాలా మంచిది.


### యోగా..

యోగా ప్రతి ఒక్కరికీ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ముఖ్యంగా డయాబెటిక్ సమస్య ఉన్నవారు యోగా చేయడం అలవాటు చేసుకోవాలి. రాత్రి భోజనం చేసిన తర్వాత కొంత సమయం పాటు వజ్రాసనం వంటి యోగాసనాలను అలవాటు చేసుకోవాలి. ఇలా ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా మధుమేహాన్ని నియంత్రించడం సాధ్యమవుతుంది.

# ఏ వయసులో ఎన్ని గంటలు నిద్ర అవసరం?


**శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఒక వ్యక్తికి తగినంత నిద్ర అవసరం. మంచి నిద్ర మిమ్మల్ని రోజంతా శక్తివంతంగా ఉంచడమే కాకుండా మిమ్మల్ని మీ మూడ్ ని బాగు చేస్తుంది. మీరు మంచి అనుభూతి చెందుతూ.. నిద్రలో శరీరంలో ఉత్పత్తి అయ్యే కొన్ని హార్మోన్లు కణాలను సరిచేయడం ద్వారా శరీరం శక్తి వినియోగాన్ని నియంత్రించడంలో సహాయపడతాయి.**





**సీడీఓ ప్రకారం.. రాత్రికి ఆరు గంటల కంటే తక్కువ నిద్రపోయే వ్యక్తులు మధుమేహం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. సరిగ్గా నిద్రపోకపోవడం వల్ల ఆరోగ్యానికి కలిగే హానిని తెలుసుకున్న తర్వాత, ఏ వయస్సులో ఉన్న వ్యక్తి ఎన్ని గంటలు నిద్రపోవాలో ఇప్పుడు తెలుసుకుందా.. నేషనల్ స్లీప్ ఫౌండేషన్ తన అధ్యయనంలో ఎవరూ ఎన్ని గంటలు నిద్రపోవాలనే వివరాలు ఇలా ఉన్నాయి.**

- 0-3 నెలలు: నిద్ర సమయం 14 నుంచి 17 గంటలు ఉండాలి.
- 4-11 నెలలు: 12 -15 గంటలు నిద్రించాలి.
- 14-17 సంవత్సరాలు: 8 -10 గంటలు. 7 గంటల కంటే తక్కువ,11 గంటలకు మించకూడదు.
- 18- 25 సంవత్సరాలు: 7 -9 గంటలు. 6 గంటల కంటే తక్కువ,11 గంటలకు మించకూడదు.
- 26- 64 సంవత్సరాలు: 7 నుంచి 9 గంటలు.
- 65 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ: 7 నుంచి 8 గంటలు.





**కానీ కొంతమందికి వారి బిజీ లైఫ్‌స్టైల్ లేదా అలవాట్ల వల్ల తగినంత నిద్ర లేనప్పుడు.. వారికి కార్డియోవాస్క్యులర్ డిసీజ్, హై బ్లడ్ ప్రెజర్, డయాబెటిస్, ఒబేసిటీ, డిప్రెషన్, హార్ట్ ఎటాక్, స్ట్రోక్ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.**

# బాలీవుడ్‌లో ఆ సినిమా సీక్రెట్ చేప్పేసిన సాయిపల్లవి!

-ఏక్ దిన్- చిత్రంతో సాయి పల్లవి బాలీవుడ్ లో లాంచ్ అయిన సంగతి తెలిసిందే. ఇందులో అమ్మడు ఆమిర్ ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ సరసన నటించింది. ఇటీవలే రిలీజ్ అయిన సినిమాకు డివైడ్ టాక్ వచ్చింది. సాయి పల్లవి పాత్రకు మాత్రం గుర్తింపు దక్కింది. నటన పరంగా అమ్మడు పాసై పోయింది. అయితే ఈ సినిమాతోనే సాయి పల్లవి బాలీవుడ్ లో లాంచ్ అవ్వడానికి గల కారణాలు ఏంటి? అనే కొంత డిస్కషన్ కూడా జరుగుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా సాయిపల్లవి అందుకు గల కారణాన్ని రివీల్ చేసింది. -ఏక్ దిన్- కథ విన్న వెంటనే ఆమెకు హాలీవుడ్ క్లాసిక్ చిత్రం -బిఫోర్ సన్‌రైజ్- గుర్తొచ్చింది.

ఒకే రోజులో సాగే కథ ఇది. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగే సంభాషణలు, వారి భావోద్వేగాల చుట్టూ తిరిగే ఆ హాలీవుడ్ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది అభిమానులను సంపాదించుకుంది. -ఏక్ దిన్- స్క్రిప్ట్‌లో కూడా అదే తరహా స్వచ్ఛత, గాఢత ఉండటంతో సాయి పల్లవి మరో ఆలోచన లేకుండా ప్రాజెక్టును ఓకే చేసినట్లు తెలిపింది. సాధారణంగా బాలీవుడ్ అరంగేట్రం అంటే? హీరోయిన్లు భారీ కమర్షియల్ హంగులు, గ్లామర్ ఉన్న సినిమాలను ఎంచుకుంటారు. కానీ సాయి పల్లవి మాత్రం నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రనే ఎంచుకుంది.

-నేను ఎప్పుడూ కథలోని లోతును, నా పాత్ర ఇచ్చే సంతృప్తిని మాత్రమే చూస్తాను. బిఫోర్ సన్‌రైజ్ లాంటి క్లాసిక్ వైబ్‌ని ఈ కథలో చూసినప్పుడు ఒక నటిగా నాలోని ఆసక్తిని అది రేకెత్తించింది- అని వెల్లడించింది. ఈ నిర్ణయంతో ఆమెలోని కళాత్మక దృక్పథాన్ని మరోసారి చాటిచెప్పింది. ఈ సినిమాలో సాయి పల్లవి సాధారణ అమ్మాయిగా, ఎంతో సహజంగా కనిపిస్తుంది. కేవలం మాటలు, చూపులతోనే హావభావాలను పలికించాల్సిన పాత్ర ఇది. హాలీవుడ్ సినిమాల్లో ఉండే ఆ నెమ్మదైన కథనం, పాత్రల మధ్య ఉండే కెమిస్ట్రీని ఈ సినిమా ద్వారా బాలీవుడ్ ప్రేక్షకులకు అందించొచ్చని అమ్మడు బలంగా నమ్మింది.



సాయి పల్లవి నటనలోని సహజత్వం పాత్రకు మరింత ప్రాణం పోసిందని, జునైద్ ఖాన్‌తో ఆమె కెమిస్ట్రీ కూడా ఎంతో హుందాగా ఉందని విమర్శకులు ప్రశంసిస్తున్నారు. ప్రాంతీయ భాషా నటిగా ఉండి హిందీలో తొలి ప్రయత్నంలోనే ఇలాంటి ప్రయోగాత్మక కథను ఎంచుకోవడం సాహసమే అని చెప్పాలి. కానీ సాయి పల్లవికి ఉన్న నేచురల్ స్టార్ ఇమేజ్ ఈ సినిమాకు ప్లస్ పాయింట్ గా కలిసొచ్చింది. బాలీవుడ్ ప్రేక్షకులు కూడా ఆమెలోని ప్రతిభను గుర్తించి ఆదరిస్తున్నారు. ప్రస్తుతం సాయి పల్లవి బాలీవుడ్ -రామాయణ్- లోనూ నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో సీత పాత్రలో నటించనుంది. ఈ సినిమా విజయం తర్వాత సాయి పల్లవి స్టార్ డమ్ బాలీవుడ్ లో ఆకాశాన్నే అంటుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.




# పెద్ది ఎడిటింగ్ వర్క్ పూర్తి

## 4న విడుదలకు రంగం సిద్ధం

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ డైరెక్టర్ బుచ్చి బాబు సాన కాంబినేషన్‌లో వస్తున్న పెద్ది గురించి అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈ చిత్ర ఎడిటింగ్ వర్క్ పూర్తయినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సినిమా అవుట్‌పుట్ చిత్ర బృందం ఎంతో సంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా జూన్ 4న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. జూన్ 4న విడుదల కానున్నప్పటికీ, అంతకంటే ఒకరోజు ముందే అంటే జూన్ 3న భారీ స్థాయిలో ప్రీమియర్ షోలు ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. శివరాజ్ కుమార్, జగపతి బాబు, బోమన్ ఇరానీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్ మరియు సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. ఓవర్సీస్‌లో మే 7 రాత్రి నుంచి 'పెద్ది' అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కానున్నట్లు నిర్మాణ సంస్థ తెలిపింది. విడుదల తేదీ దగ్గరపడుతుండడంతో టీమ్ ప్రచారం జోరు పెంచింది. తాజాగా సినిమా ఆర్ట్ డైరెక్టర్ అవినాశ్ కొల్లా పాల్గొని, పెద్ది గురించి పలు విశేషాలు పంచుకున్నారు. 'పెద్ది'లో 70-80ల మధ్య విజయనగరం బ్యాక్‌డ్రాప్ ఉంటుందన్నారు. పొలం గట్టుపై కూర్చొని క్రికెట్ చూస్తే ఎలాంటి ఫీలింగ్ కలుగుతుందో.. ఈ సినిమా చూసినా అదే ఫీలింగ్ కలుగుతుందన్నారు. మరోవైపు త్వరలోనే దీని ట్రైలర్ రానున్నట్లు వార్తలు వస్తున్నాయి.

# శంబాల డైరెక్టర్‌తో సందీప్ కిషన్ మూవీ

టాలెంటెడ్ నటుడు సందీప్ కిషన్ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు చిత్ర బృందం అదిరిపోయే కానుకను అందించింది. సందీప్ కెరీర్‌లో 33వ చిత్రంగా అత్యంత భారీ స్థాయిలో రూపొందనున్న కొత్త ప్రాజెక్ట్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇటీవల 'శంబాల' చిత్రంతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు యుగంధర్ ముని ఈ చిత్రానికి దర్శకత్వం వహించబోతున్నాడు. ఇదొక సోషియో-ఫాంటసీ, మైథాలజికల్ అడ్వెంచర్ డ్రామాగా తెరకెక్కనుంది. 'మౌనంగా జన్మించాడు.. కాలాలను జయించేందుకు సిద్ధమయ్యాడు' అనే అర్థం వచ్చేలా విడుదల చేసిన ఈ చిత్ర అనౌన్స్‌మెంట్ పోస్టర్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది. ఈ పోస్టర్‌లో సింహం ఒక చిన్నారిని చూస్తూ గంభీరంగా కనిపిస్తుండగా, మధ్యలో ఉన్న కత్తి సినిమా నేపథ్యాన్ని ప్రతిబింబిస్తోంది. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్ అన్నభిమోజు, మహీధర్ రెడ్డి ఈ పాన్-ఇండియా చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. తెలుగుతో పాటు తమిళం, హిందీ భాషల్లో కూడా ఈ సినిమా విడుదల కానుంది. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం, ఈ ఏడాది ఆగస్టు నుంచి రెగ్యులర్ షూటింగ్‌కు వెళ్లనుంది.



# కార్తీతో మ్యాడ్ డైరెక్టర్ మూవీ

తమిళ స్టార్ హీరో కార్తీ, టాలీవుడ్ యంగ్ డైరెక్టర్ కళ్యాణ్ శంకర్ కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతుందనే విషయం తెలిసిందే. తాజాగా ఈ క్రేజీ ప్రాజెక్ట్ హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైనట్లు తెలుస్తుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రం పూజా కార్యక్రమంతో అధికారికంగా పట్టాలెక్కింది. టాలీవుడ్‌లో 'మ్యాడ్' ,'మ్యాడ్ స్క్వేర్' చిత్రాలతో సూపర్ హిట్స్ అందుకున్న దర్శకుడు కళ్యాణ్ శంకర్, ఇప్పుడు హీరో కార్తీతో ఒక భారీ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌ను ఎ÷-లాన్ చేశారు. ఈ సినిమాలో కార్తీ సరసన మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటించబోతుంది. నేడు హైదరాబాద్‌లో జరిగిన ముహూర్తపు వేడుకలో చిత్ర యూనిట్ సభ్యులు మరియు పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నట్లు సమాచారం. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. కార్తీకి తెలుగులో ఉన్న క్రేజ్, కళ్యాణ్ శంకర్ మార్క్ హ్యూమర్ తోడవడంతో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సందడి చేయడం ఖాయమని ఫ్యాన్స్ భావిస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.



# 'టాప్' లేపిన సన్ రైజర్స్..

ఐపీఎల్ 2026 సీజన్లో మాజీ చాంపియన్ సన్ రైజర్స్ హైదరాబాద్ దుమ్ము రేపింది. బుధవారం టేబుల్ టాపర్ పంజాబ్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో 33 పరుగులతో ఘనవిజయం సాధించింది. దీంతో తొలిసారిగా టోర్నీలో టాప్ ప్లేస్ ను దక్కించుకుంది. అంతకుముందు స్థానిక హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో జరిగిన లీగ్ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 235 పరుగులు చేసింది. మిడిలార్డర్ బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్ స్టన్నింగ్ ఫిఫ్టీ (43 బంతుల్లో 69, 3 ఫోర్లు, 4 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచి, ఆరెంజ్ క్యాప్ ను సొంతం చేసుకున్నాడు. అనంతరం ఛేజింగ్ లో పంజాబ్ అనుకున్న స్థాయిలో రాణించలేకపోయింది. ఓవర్లన్నీ ఆడిన పంజాబ్ .. 7 వికెట్లకు 202 పరుగులు చేసి, ఓడిపోయింది. వన్ డౌన్ బ్యాటర్ కూపర్ కాన్లీ సూపర్బ్ సెంచరీ (59 బంతుల్లో 107 నాటౌట్, 7 ఫోర్లు, 8 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో పాట్ కమిన్స్, శివాంగ్ కుమార్ కు రెండేసి వికెట్లు దక్కాయి. ఈ విజయంతో ఏడు విజయాలతో టేబుల్ టాప్ ప్లేస్ ను సన్ రైజర్స్ దక్కించుకుంది. మరోవైపు పంజాబ్ కు ఇది వరుసగా మూడో ఓటమి కావడం విశేషం. గురువారం జరిగే మ్యాచ్‌లో రాయల్ చాలేంజర్స్ బెంగళూరుతో లక్నో సూపర్ జెయింట్స్ తలపడనుంది. భారీ స్కోరుతో బరిలోకి దిగిన పంజాబ్ కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. సూపర్ ఫామ్ లో ఉన్న ప్రియాంశ్ ఆర్య (1) తొలి ఓవర్లోనే ఔట్ కావడం షాకింగ్ గా మారింది. తర్వాతి ఓవర్ లోనే మరో విధ్వంసక ఓపెనర్ ప్రభ్ సిమ్రాన్ సింగ్ (3) కూడా వెనుదిరగడంతో పంజాబ్ కోలుకోలేకపోయింది. ఈ సీజన్ లో వీరిద్దరూ మెరుపు ఆరంభాలను ఇస్తూ, రాణిస్తున్నారు. అయితే వరుస బంతుల్లో వీరిద్దరూ వెనుదిరగడంతో పంజాబ్ కష్టాల్లో పడింది. ఆ తర్వాత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (5)ను ఇషాన్ మలింగా బోల్తా కొట్టించాడు. ఆ తర్వాత మార్కస్ స్టొయినిస్ (28) వేగంగా ఆడే ప్రయత్నం చేశాడు. అయితే శివాంగ్ బౌలింగ్ లో భారీ షాట్ కు ప్రయత్నించి, కీపర్ క్యాచ్ ఇచ్చి పెవిలియన్ కు చేరాడు. దీంతో పంజాబ్ పీకల్లోతు కష్టాల్లో పడింది. మరోవైపు నాలుగు వికెట్లు పడినా, కాన్నోలీ ఏమాత్రం వెనుకంజ వేయలేదు. చకచకా పరుగులు సాధిస్తూ, వేగంగా ఆడాడు. దీంతో పవర్ ప్లేలో 57 పరుగులు వచ్చాయి. సూర్యాంశ్ షెడ్గే (25) తనకు మంచి సహకారం అందించాడు. వీరిద్దరూ ఐదో వికెట్ కు 47 పరుగులు జోడించడంతో పంజాబ్ కాస్త కోలుకున్నట్లు అయింది. ఈ దశలో 34 బంతుల్లో అర్ధ సెంచరీ చేసిన కాన్నోలీ, అన్‌స్టాపబుల్ గా అనిపించాడు. మరోవైపు షెడ్గే ఔటైన తర్వాత శశాంక్ సింగ్ (4), మార్కో యన్సెన్ (19) విఫలమైనా తను మాత్రం చివరికంటా నిలిచాడు. ఈక్రమంలో 57 బంతుల్లో సెంచరీని కంప్లీట్ చేసుకున్నాడు. అతని పోరాటంతో పంజాబ్ రన్ రేట్ పడిపోకుండా ఓటమి పాలైంది. ఇక చక్కగా బౌలింగ్ చేసిన సన్ కెప్టెన్ పాట్ కమిన్స్ కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది.



# క్లారిటీ లేకుంటే టాప్ ప్లేయర్స్ ఉన్నా వేస్టే: రిషభ్ పంత్

క్లారిటీ లేకుండా క్రికెట్‌లో రాణించడం కష్టమని లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్ అన్నాడు. స్పష్టత లేనప్పుడు జట్టులో ఎంత పెద్ద ప్లేయర్లు ఉన్నా వృథానేనని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ)తో లక్నో వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. టాస్ సందర్భంగా మాట్లాడిన రిషభ్ పంత్.. తమ జట్టును గాయాల బెడద వేధిస్తోందని తెలిపాడు. దాంతో తుది జట్టులో పలు మార్పులు చేశామని వెల్లడించాడు. 'మా జట్టులో కొందరు ఆటగాళ్లకు గాయాలయ్యాయి. అందుకే ఇంగ్లిస్ స్థానంలో అర్షిన్ కుల్కర్ణి జట్టులోకి వచ్చాడు. ఇంగ్లిస్‌కు స్వల్ప గాయమైంది. మోహ్సిన్‌కు కూడా చిన్న గాయమైంది. దాంతో మణిమారన్ సిద్ధార్థ్ స్థానంలో షాబాజ్ అహ్మద్ బరిలోకి దిగాడు. మేం మరింత క్లారిటీతో ముందుకు సాగాలని నిర్ణయించుకున్నాం. మేమంతా అగ్రశ్రేణి ఆటగాళ్లమని మాకు తెలుసు. కానీ కొన్నిసార్లు క్రికెట్‌లో స్పష్టత లోపించినప్పుడు ఇలా పరాజయాలు ఎదురవుతుంటాయి. కాబట్టి చాలా వరకు మేం స్పష్టత గురించి మాట్లాడుకుంటున్నాం. బ్యాటింగ్ ఆర్డర్‌లో కూడా కొన్ని మార్పులు ఉన్నాయి. కాబట్టి వీటిని పరిష్కరించి వచ్చే సీజన్ నాటికి సిద్ధమవుతామని ఆశిస్తున్నాం. టీ20 క్రికెట్‌లో స్థిరమైన వాతావరణం ఉండటం చాలా అవసరం. కానీ అదే సమయంలో మార్పులు అవసరమైనప్పుడు ఆ మార్పులు చేయగలగాలి. ఎందుకంటే ప్రతిసారీ ఒకే పని చేయడం వల్ల ఒకే రకమైన ఫలితం రాకపోవచ్చు. కాబట్టి కొన్నిసార్లు కొత్తగా ప్రయత్నించాలి. ముఖ్యంగా ప్రస్తుతం మేం ఉన్న స్థితిలో ప్రయోగాలు చేయడం తప్పేం కాదు. ఇది 180-190 స్కోరు వచ్చే వికెట్‌లా కనిపిస్తోంది. గతంలో జరిగిన చాలా మ్యాచ్‌ల కంటే ఇది మెరుగైన వికెట్.'అని రిషభ్ పంత్ చెప్పుకొచ్చాడు. మరోవైపు టాస్ గెలిచిన రజత్ పాటిదార్ బౌలింగ్ ఎంచుకున్నాడు. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని చెప్పాడు. 'చిన్నస్వామి స్టేడియం తరహాలో ప్రేక్షకుల గోల లేకపోయినా.. ఇప్పటికీ సందడిగానే ఉంది. ఇది గట్టి ఉపరితలం అని నేను భావిస్తున్నా. ఇది నల్ల రేగడి నేల పిచ్. పైగా ఇక్కడ గత 4-5 మ్యాచ్‌ల్లో తక్కువ స్కోర్లు నమోదయ్యాయి. మేం ప్రత్యర్థిని వీలైనంత తక్కువ స్కోరుకు పరిమితం చేయడానికి ప్రయత్నిస్తాం.గత మ్యాచ్ తర్వాత మాకు సుదీర్ఘ విరామం లభించింది. అందరూ మంచి మానసిక స్థితిలో కనిపిస్తున్నారు. ఆరు ఏడు రోజుల కష్టపడి చేసిన శిక్షణ తర్వాత మేం మళ్లీ కలిశాం. నేను చెప్పినట్లుగా.. టోర్నీ ఆసాంతం అందరూ బాగా రాణిస్తున్నారు. మేం ఈ గేమ్ కోసం ఎదురు చూస్తున్నాం. మేం పాత జట్టుతోనే బరిలోకి దిగుతున్నాం.'అని రిషభ్ పంత్ చెప్పుకొచ్చాడు.



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.